RNI NO.TELTEL/2010/33275

# ప్రజా కలం

తెలుగు దినపత్రిక

Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com, www.magzter.com

గురువారం | 01-01- 2025 | సంపుటి: 15 , సంచిక: 273, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada




ప్రజాకలం పాఠకులకు,
ప్రకటనదారులకు, అధికారులకు
రాజకీయనాయకులకు, కార్యకర్తలకు
సిబ్బందికి, మిత్రులకు, మా శ్రేయోభిలాషులకు
నూతన సంవత్సర
శుభాకాంక్షలు
- ప్రజాకలం టీం

## కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై

# తీర్పు రిజర్వు

### తీర్పు ఇచ్చేదాకా అరెస్టు వద్దు.. హైకోర్టు ఆదేశం..



- హెచ్ఎండీఏ నిధులను రేస్‌లకు వినియోగించవచ్చా?
- దర్యాప్తు ఏ దశలో ఉంది? ఇప్పటివరకు ఏం చేశారు?
- ఫార్ములా ఈ-రేస్ కేసులో ఏసీబీకి ధర్మాసనం ప్రశ్నలు

**హైదరాబాద్, డిసెంబర్ 31 (ప్రజాకలం ప్రతినిధి):** ఫార్ములా ఈ-రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసులో కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌లో తీర్పు వెలువరించే వరకు ఆయనను అరెస్ట్ చేయరాదని హైకోర్టు పేర్కొంది. ఈ మేరకు తీర్పును రిజర్వు చేస్తున్నట్లు ప్రకటించింది. ఏసీబీ దర్యాప్తును మాత్రం యథావిధిగా చేసుకోవచ్చని తెలిపింది. అయితే విచారణలో భాగంగా ఇటు కేటీఆర్‌కు, అటు ఏసీబీకి ధర్మాసనం పలు ప్రశ్నలు వేసింది. హెచ్ఎండీఏ నిధులను ఇలాంటి రేసింగ్‌ల కోసం వినియోగించవచ్చా? ఏ నిబంధనల ప్రకారం ఈ -రేసింగ్‌కు ఖర్చు చేశారు? అని ప్రశ్నించింది. మిగతా ఇద్దరు నిందితులు అర్వింద్‌కుమార్, బీఎల్ఎన్ రెడ్డి పిటిషన్‌లు దాఖలు చేశారా? దర్యాప్తు ఎంతవరకు వచ్చింది? ఇప్పటివరకు ఏంచేశారు? అని ఆరా ?తీసింది.

తరువాయి 2వ పేజీలో...



## హైదరాబాద్ ఖాజాగూడలో

# హైడ్రా చర్యలు

### రోడ్డున పడ్డ కూలీలు.. సామగ్రి డివైడర్లపైకి

**హైదరాబాద్, డిసెంబర్ 31 (ప్రజాకలం ప్రతినిధి):** ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని నానక్‌రామ్‌గూడ-ఖాజాగూడ రహదారికి ఇరువైపులా ఉన్న భగీరథమ్మ కుంట, తౌటోనికుంట బఫర్‌జోన్‌లలో వేసిన రేకుల షెడ్లను హైడ్రా కూల్చివేసింది. దీంతో.. వాటిల్లో నివాసముంటున్న కూలీలు రోడ్డునపడ్డారు. ఈ చర్యపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. భగీరథమ్మ, తౌటోనికుంటల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లలో రేకుల షెడ్లను వేసిన కొందరు వ్యక్తులు..

తరువాయి 2వ పేజీలో...

- నోటీసులు ఇచ్చామన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్
- ఆధారాల్లేకుండా చర్యలా: హైకోర్టు ఆగ్రహం
- హైడ్రా కమిషనర్‌ను మళ్లీ పిలవాల్సి వస్తుందని వ్యాఖ్య
- వాదనలకు అవకాశమిచ్చి, చర్యలు తీసుకోవాలని ఆదేశాలు

## 30 ఏళ్ల నా పోరాటం

# సాధించి తీరుతా..




### మందకృష్ణ మాదిగ

**"లక్ష డప్పులు-వేల గొంతులు" విజయవంతం చేద్దాం : బీసీ కవులు, కళాకారులు**

**మాలా మాదిగలు వాటాలు పంచుకోవడం ప్రజాస్వామికమే : దరువు అంజన్న**

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ : ఏబీసీడీల వర్గీకరణ ముమ్మాటికి ప్రజాస్వామ్యమైనదని, గత 30 సంవత్సరాలుగా మాదిగల ఏబీసీడీ వర్గీకరణ ఉద్యమం ఎడతెరిపి లేకుండా సాగిందని, నేడు చివరి దశలో ఉండగా అడ్డుకాలేయడం సమంజసం కాదని, మాదిగలు, మాదిగ ఉప కులాలు, వాస్తవానికి వెనుకబడి ఉన్నాయని వారికి న్యాయం జరగాలని రేపు జరగబోయే లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగమవుతామని బీసీ కవులు, కళాకారులు అన్నారు. సోమవారం మేడ్చెల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం షాపూర్ నగర్, ఏఐటీయూసీ భవన్లో ప్రముఖ కవి గాయకులు ఓయూజేఏసీ ఉద్యమ నేత దరువు అంజన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈసమావేశానికి ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ పాల్గొని మాట్లాడుతూ...ఎస్సీ వర్గీకరణ చేస్తామని ముందుకొచ్చిన ప్రతి పార్టీకి మద్దతు తెలిపాము, నేను ఏ పార్టీలో చేరలేదు, భవిష్యత్తులో చేరను, ఇప్పటి వరకు నా కండువా మారలేదు, భవిష్యత్తులోనూ మారదని తెలిపారు. జాతి కోసమే ఏ పార్టీకైనా మద్దతు ఇచ్చాం. ఏ పార్టీతోనైనా యుద్ధం చేశాం, టీడీపీ కాంగ్రెస్ BRS లకు కూడా మద్దతు ఇచ్చాం చివరకు ప్రధానమంత్రి ఇచ్చిన హామీతో బీజేపీకి మద్దతు ఇచ్చాం.మేము చివరికి మద్దతు ఇచ్చింది బీజేపీకే అన్నారు. మొదటి టీడీపీ తరువాత కాంగ్రెస్, ఉద్యమకాలంలో BRS లకు గత 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ కు కూడా మద్దతు ఇచ్చామన్నారు. మా నిర్ణయాలు మా జాతి కోసమే తప్ప వ్యక్తిగతం కాదు. కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా అవిడఫిట్ దాఖలు చేసింది.

తరువాయి 2వ పేజీలో...

# కార్పొరేట్ స్థాయిలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు



### తొలిదశలో నాలుగు జిల్లాల్లో నిర్మాణం
### గచ్చిబౌలిలో మోడల్ రిజిస్ట్రేషన్ ఆఫీసు
### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్, డిసెంబరు 31: ప్రజలకు పారదర్శకమైన సేవలను అందించేందుకు వీలుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ స్థాయిలో పునర్ వ్యవస్థీకరణ చేయనున్నట్లు రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సీఎస్ఆర్ నిధుల ద్వారా ఆధునిక హంగులతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మించబోతున్నట్లు చెప్పారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా మెరుగైన వసతులు కల్పించడమే ధ్యేయంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్ వ్యవస్థీకరణ చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా అత్యాధునిక వసతులతో శాశ్వత భవనాలను నిర్మించాలని, ఇందుకు అవసరమైన భూములను గుర్తించాలని రంగారెడ్డి, మెదక్, సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుండగా 37 మాత్రమే సొంత భవనాలు కలిగి ఉన్నాయని, మిగిలినవన్నీ అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని, ఈ పరిస్థితిలో మార్పు తీసుకొచ్చేలా కార్పొరేట్ స్థాయిలో నూతన కార్యాలయాల నిర్మాణం చేపడతామన్నారు. తొలి దశలో సంగారెడ్డి జిల్లాలో సంగారెడ్డి, పటాన్‌చెరు, మేడ్చెల్ జిల్లాలో మేడ్చెల్, కుత్బుల్లాపూర్, ఉప్పల్‌లో, రంగారెడ్డి జిల్లాకు సంబంధించి కందుకూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఫోర్త్ సిటీలో నిర్మించనున్నట్లు వెల్లడించారు. అలాగే, గండిపేట, శేరిలింగంపల్లి కార్యాలయాలతో పాటు, రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్‌ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (తాలిమ్) వద్ద మోడల్ ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంగా నిర్మించనున్నట్లు చెప్పారు. జనవరిలోనే దీనికి శంకుస్థాపన జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ జిల్లాకు సంబంధించి బంజారాహిల్స్, ఎస్‌ఆర్‌నగర్, గోల్కొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు షేక్‌పేట ప్రాంతంలో ఒకే చోట నిర్మించాలని నిర్ణయించామన్నారు.

**3 ఎకరాల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం**

తొలిదశలో నిర్మించే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఒకొక్కటి కనీసం మూడు ఎకరాల విస్తీర్ణంలో ఉంటాయన్నారు. పది నుంచి 15 వేల చదరపు అడుగుల్లో భవన నిర్మాణం చేపడతామని చెప్పారు. డిమాండ్ ఎక్కువ ఉండే ప్రాంతాల్లో కొత్త సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతిని నిర్మూలించేందుకు వీలుగా సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వినియోగించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామరెడ్డి కూడా పాల్గొన్నారు.






## సాగు చేసే ప్రతి రైతుకూ

# 'భరోసా' ఇవ్వాలి



### ఇది నా వ్యక్తిగత అభిప్రాయం

**పథకంపై మంత్రివర్గ ఉపసంఘం చర్చిస్తోంది**

**మంత్రివర్గ భేటీలోనే విధివిధానాలపై నిర్ణయం: తుమ్మల**

సత్తుపల్లి/హైదరాబాద్, డిసెంబరు 31 : రైతుగా, వ్యవసాయ శాఖ మంత్రిగా పంట సాగు చేసే ప్రతి ఒక్క రైతుకూ ఏ రకమైన కోత లేకుండా రైతు భరోసా అందాలనేది తన వ్యక్తిగత అభిప్రాయమని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతు భరోసా పథకానికి సంబంధించిన విధివిధానాలపై ప్రభుత్వం ఇంకా ఏ విధమైన నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. కొన్ని మీడియా సంస్థలు, ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని రైతులు నమ్మవద్దని కోరారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలంలోని తన వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం మంత్రి విలేకరులతో మాట్లాడారు. రైతుభరోసా విధివిధానాలపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన మంత్రివర్గ ఉపసంఘం చర్చిస్తోందని చెప్పారు. మంత్రివర్గ సమావేశంలోనూ చర్చించిన తరువాతే ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయమే తుది నిర్ణయం అని పేర్కొన్నారు. రైతుభరోసాపై ప్రభుత్వ నిర్ణయం జరిపోయిందంటూ కొన్ని మీడియా సంస్థలు, ప్రతిపక్షాలు ప్రచారం చేయటం తగదన్నారు.

తరువాయి 2వ పేజీలో...

## కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై

# తీర్పు రిజర్వు

మొదటి పేజీ తరువాయి...

దర్యాప్తుపై తాము స్టే ఇవ్వలేదని గుర్తు చేసింది. విదేశీ సంస్థ అయిన ఫార్ములా ఈ-ఆపరేషన్స్ (ఎఫ్ఈవో)కు అక్రమంగా రూ.54 కోట్లు చెల్లించారంటూ మునిసిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ చేసిన ఫిర్యాదుతో కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసును కొట్టేయాలని కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. కేటీఆర్ తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది సిద్ధార్థ దవే, గండ్ర మోహన్‌రావు, ప్రభాకర్‌రావు వాదనలు వినిపించారు. "ఏసీబీ నమోదు చేసిన సెక్షన్లకు కావాల్సిన ముడిసరుకు లేదు. ఎలాంటి నేరం లేకుండానే రాజకీయ కుట్రతో కేసు నమోదు చేశారు. నిధులు సొంతానికి వాడుకున్నట్లు, దుర్వినియోగం చేసినట్లు, నా వాళ్లకు లబ్ధి కలిగేలా వ్యవహరించినట్లు ఎక్కడా నిరూపించలేకపోయారు. చట్టబద్ధమైన ఒప్పందం మేరకు బ్యాంకు ద్వారా జరిగిన లావాదేవీ ఇది" అని కేటీఆర్ పేర్కొన్న అభిప్రాయాలను ఆయన తరఫు న్యాయవాదులు వివరించారు.

**ప్రతి ఉల్లంఘననూ నేరంగా పరిగణించలేం..**

ఉల్లంఘనలు జరిగి ఉండొచ్చని, కానీ.. నేరం జరగలేదని కేటీఆర్ న్యాయవాదులు తెలిపారు. "ప్రతి ఉల్లంఘనకు క్రిమినాలిటీని అంటగట్టలేం. నా అధీనంలో ఉన్న ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసినట్లు ఆరోపణ ఎక్కడా లేదు. అప్పటి మునిసిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి అర్వింద్‌కుమార్ రూపొందించిన ఫైల్‌కు నేను ఆమోదం తెలిపాను. అంతే తప్ప నేను ఏ ఒప్పందంపైనా సంతకాలు చేయలేదు. రెగ్యులేటరీల అనుమతి పొందాల్సిన బాధ్యత నాది కాదు. కేవలం నాపై ఈ కేసు పెట్టాలనే దురుద్దేశంతోనే గత ప్రభుత్వ వాయిదాలు ఎగవేసి ఒప్పందాన్ని ఉల్లంఘించింది. 'మహ్మద్ వాజిద్' కేసులో దురుద్దేశంతో పెట్టే కేసులను కొట్టేయాలని సుప్రీంకోర్టు చెప్పింది. దురుద్దేశం అనే ఒక్క కారణంతో ఈ కేసును కొట్టేవచ్చు. 'సతీశ్ శర్మ' కేసులో కేవలం అప్రూవల్ ఇచ్చినంత మాత్రాన మంత్రిని బాధ్యులను చేయలేమని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. విదేశీ కంపెనీతో ఒప్పందం చేసుకోవద్దని చట్టంలో ఎక్కడైనా ఉందా? అక్రమాలు జరిగినట్లు భావిస్తే.. విదేశీ కంపెనీపై ఎందుకు కేసు పెట్టలేదు? సదరు నిధులను వెనక్కి రప్పించడానికి ఏం చర్యలు తీసుకున్నారు? ఒప్పందం రద్దుకు ఏం చర్యలు తీసుకున్నారు?" అని కేటీఆర్ పేర్కొన్న విషయాన్ని న్యాయవాదులు కోర్టు దృష్టికి తెచ్చారు. కాగా, ఏసీబీ తరఫున అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి, ఫిర్యాదుదారైన మునిసిపల్‌శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ (రాష్ట్ర ప్రభుత్వం) తరఫున సీనియర్ న్యాయవాది సీవీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఇలాంటి రేసింగ్‌లకు హెచ్ఎండీఏ నిధులు ఖర్చు చేయకూడదన్నారు. ప్రస్తుత కేసులో నగర అభివృద్ధికి ఖర్చు చేశారా? నిందితుల అభివృద్ధికి ఖర్చు చేశారా? ఇతరుల అభివృద్ధికా? అనేది తేలాల్సి ఉందన్నారు. మిగతా ఇద్దరు నిందితులను అరెస్ట్ చేయలేదని, దానకిశోర్ స్టేట్‌మెంట్‌పే రికార్డు చేశామని తెలిపారు. పిటిషనర్ (కేటీఆర్) దర్యాప్తును అడ్డుకోవాలనే ఉద్దేశంతో తొందరపడి హైకోర్టుకు వచ్చారని పేర్కొన్నారు.

**కేసుకు తగిన ముడిసరుకు ఉంది..!**

"గవర్నర్ ఆమోదం తీసుకున్న తర్వాతే కేసు నమోదు చేశాం. ఏసీబీ పెట్టిన సెక్షన్లకు కావాల్సిన ముడిసరుకు ఈ కేసులో పుష్కలంగా ఉంది. తన ఆదేశాలతోనే చెల్లింపులు జరిగినట్లు కేటీఆరే స్వయంగా అంగీకరించారు. పబ్లిక్ సర్వెంట్లు నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలి. చెల్లింపులు చేసే ముందు మంత్రిమండలి, ఆర్థికశాఖ అనుమతి పొందలేదు. హెచ్ఎండీఏ రూ.10 కోట్ల కంటే ఎక్కువ ఖర్చు చేస్తే తీసుకోవాల్సిన పరిపాలనా అనుమతి తీసుకోలేదు. సెక్రటేరియట్ బిజినెస్ రూల్స్ ఉల్లంఘించారు. విదేశీ మారకంలో చెల్లింపుల ద్వారా ఆర్బీఐ నిబంధనలు, ఎన్నికల కోడ్ ఉల్లంఘించారు. మొత్తమ్మీద గంపగుత్తగా నిబంధనల్ని తుంగలో తొక్కారు. విదేశీ సంస్థతో ఒప్పందానికి ముందు అంతపెద్ద మొత్తం ఎలా చెల్లిస్తారు? ఎఫ్ఐఆర్‌లో అన్ని వివరాలూ ఉండాలని లేదు. దర్యాప్తు జరుగుతున్న కొద్దీ నిందితుల తొలగింపు, కొత్త నిందితులను చేర్చడం జరుగుతుంటాయి. చార్జిషీట్‌లో సంపూర్ణంగా ఉంటాయి. పిటిషనర్ వాదనలన్నీ ట్రయల్ కోర్టులో చెప్పుకోవచ్చు. డబ్బు ఎవరి జేబుకు చేరిందనేది దర్యాప్తులో తేలుతుంది. ఈ దశలో జోక్యం చేసుకోరాదు" అని పేర్కొన్నారు. వాదనల సందర్భంగా పలు సుప్రీంకోర్టు తీర్పులతోపాటు 'చంద్రబాబు నాయుడు' కేసు సైతం చర్చకు వచ్చింది. వాదనలు విన్న ధర్మాసనం.. తీర్పును రిజర్వు చేస్తున్నట్లు ప్రకటించింది.

## 30 ఏళ్ల నా పోరాటం

# సాధించి తీరుతా..

మొదటి పేజీ తరువాయి...

తద్వారానే ఎస్సీ వర్గీకరణకు మార్గం సుగమమైందిన్నారు. కాంగ్రెస్ లో మాలలకు పలుకుబడి ఎక్కువ, దేశంలో మూడు పదవులు ఉన్న కుటుంబాల్లో గాంధీ కుటుంబం తరువాత మళ్ళీ మాలలకే ఉంది. ఖర్గే కుటుంబంలో మూడు పదవులు, వివేక్ కుటుంబంలో మూడు పదవులు ఉన్నాయి. రెడ్డి కులస్తుల కుటుంబాలలో కూడా మూడు పదవులు లేవు కానీ మాలలకి ఉన్నాయి. ఇది వారి పలుకుబడికి నిదర్శనం అన్నారు. ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవడానికి బలమైన ప్రయత్నాలు చేస్తున్నారు. ఇన్ని రోజులు తెర వెనుక ఉండి ఎస్సీ వర్గీకరణను అడ్డుకున్న వాళ్ళు ఇప్పుడు ప్రత్యక్షంగా రంగంలోకి దిగారు. వారికి లక్షల కోట్ల డబ్బులు , టీవీ, పేపర్, మీడియా తో పాటు రాజకీయ ప్రాబల్యం ఉంది, అలాంటి బలవంతులతో మాదిగలు పోరాడాల్సి వస్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణ మీద రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నట్లు కనపడినప్పటికి ఆయన మీద మాలల ప్రభావం తీవ్రంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల మాదిగల మేధావుల సభలో ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నాం కానీ అడ్డుకునే శక్తులు బలంగా ఉన్నాయని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నాటి కన్నా నేడు ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవడానికి మాలలు శక్తినంతా ప్రయోగిస్తున్నారు. ఎస్సీ వర్గీకరణ జాప్యం జరుగుతుంది, ఈఅడ్డంకులను ఎదుర్కొని జాతిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. వివేక్ వెంకటస్వామి దగ్గర లక్షల కోట్ల డబ్బులు ఉన్నాయి. మాదిగల దగ్గర లక్షల డప్పులు ఉన్నాయి. డబ్బులు ఉన్నోళ్ళ దగ్గర అధర్మం ఉన్నది, డప్పులు ఉన్నోళ్ల దగ్గర ధర్మం ఉన్నది. కనుక ధర్మమే గెలుస్తుంది, ఎస్సీ వర్గీకరణ జరిగి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. ముప్పై ఏళ్ల పోరాటంలో కళాకారుల పాత్ర పరిమితంగా ఉంది, అంతిమ పోరాటంలో జాతిని గెలిపించాల్సిన బాధ్యత కళాకారులు కళా నాయకులదే అన్నారు. ఎస్సీ వర్గీకరణ మీద జరుగుతున్న కుట్రలను ఎదుర్కోవడానికి వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా ప్రదర్శన...

ఈచారిత్రక కార్యక్రమంలో కళాకారులు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలి.

జనవరి 3న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి గొంతులు లక్ష డప్పులు విజయవంతం కోసం రథయాత్రలు ఆరంభం

ఫిబ్రవరి 3న ఛలో హైదరాబాద్

వెయ్యి గొంతులు లక్ష డప్పులు మండే మాదిగ గుండెల చప్పుళ్ళు...

125 అడుగుల అంబెడ్కర్ విగ్రహం నుండి మహా ప్రదర్శన ప్రారంభమై నెక్లెస్ రోడ్ మీదుగా బయలుదేరి సంజీవయ్య పార్క్ నుండి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న, దండోరా ఇంచార్జి జాతీయ అధ్యక్షుడు ఎన్ వై అశోక్ మాదిగ, పాటమ్మ రాంబాబు, సిపిఐ ఉమా మహేష్, బీసీ ఉద్యమ నేత బత్తుల సిద్దేశర్లు, కవి భైరగి మోహన్, వెంకటాచారి, భాస్కర్ చారీ, ముత్యపాగా మల్లేష్, దుడ్డు రాహుల్, సాయిరాజ్, రమేష్ లు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ఖాజాగూడలో హైడ్రా చర్యలు

మొదటి పేజీ తరువాయి...

వాటిని కూలీలకు అద్దెకిచ్చారు. ఈ వ్యవహారంపై ఫిర్యాదులు రావడంతో హైడ్రా మంగళవారం ఉదయం రంగంలోకి దిగింది. 10 ఆక్రమణలను తొలగించింది. ఆ షెడ్లలో ఉంటున్న కూలీలకు తమ సామగ్రిని తీసుకోవడానికి మాత్రమే సమయం ఇవ్వడంతో.. వంటావార్పుల్లేక.. వారు రోడ్డుపక్కనే పడిగాపులుకాయడం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కూలీల పిల్లలు "ఆకలి" అంటూ దీనంగా కూర్చున్న వీడియోలు.. ఇంటి సామగ్రి కుప్పలుగా రోడ్డుపక్కన పడి ఉన్న ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టాయి. షెడ్ల ... తొలగించాలని ముందుగానే నోటీసులు ఇచ్చామని, చెరువుల ఆక్రమణల విషయంలో ఉపేక్షించేది లేదని హైడ్రా చీఫ్ రంగనాథ్ ఈ సందర్భంగా స్పష్టంచేశారు. అయితే.. తమకు ఎలాంటి నోటీసులు అందలేదని కూలీల కుటుంబాలు చెబుతున్నాయి.

ఇటీవల హైడ్రా కమిషనర్ మాట్లాడుతూ.. ఆక్రమణల విషయంలో యజమానులతోపాటు.. అద్దెకు ఉంటున్నవారికి కూడా సమాచారం ఇస్తామని పేర్కొన్నారు. ఖాజాగూడ కూల్చివేతల విషయంలో ఆ విషయాన్ని విస్మరించారనే విమర్శలు వినిపిస్తున్నాయి. "కబ్జాల్లో ఇదో ప్రణాళిక. తొలుత షెడ్లు వేస్తారు. కూలీలకు అద్దెకిస్తారు. కూల్చివేతలకు వెళ్లే 'మానవత్వం' పేరుతో అడ్డుకునే ప్రయత్నాలు చేస్తారు. చెరువుల ఆక్రమణల విషయంలో ఇలాంటి వాటిని ఉపేక్షించేది లేదు. కఠినంగా వ్యవహరిస్తాం" అని రంగనాథ్ వ్యాఖ్యానించారు.

**హైడ్రా పోలీసస్టేషన్‌కు సీఎం గ్రీన్ సిగ్నల్..!**

హైడ్రా ప్రత్యేక పోలీసస్టేషన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పచ్చజెండా ఊపారు. ఈ మేరకు మంగళవారం ఆయన సంబంధిత ఫైల్‌పై సంతకం కూడా చేసినట్లు సమాచారం. దీంతో ఒకట్రెండ్రోజుల్లో హైడ్రా ఠాణాకు సంబంధించి ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశాలున్నాయి. హైడ్రా పోలీసస్టేషన్ ఏర్పాటైతే.. ఈ విభాగం పోలీసులకు ఇక నుంచి ఎఫ్ఐఆర్ నమోదు చేసే వెసులుబాటు కలుగుతుంది.

# సాగు చేసే ప్రతి రైతుకూ 'భరోసా' ఇవ్వాలి

మొదటి పేజీ తరువాయి...

రైతుభరోసా పథకంలో రైతుల సంఖ్యను తగ్గించే ప్రయత్నం జరుగుతోందనే ప్రచారంలోనూ వాస్తవం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్ణయమే తీసుకోనప్పుడు రైతుల సంఖ్యను తగ్గిస్తున్నట్లు ఎలా చెబుతారన్నారు. మంత్రివర్గ ఉపసంఘంలో రైతుభరోసా విధివిధానాలపై చర్చ మాత్రమే చేశామన్నారు. సాగు చేసే ప్రతి ఒక్క రైతుకు ఆర్థిక వెసులుబాటు కలిగించాలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతుభరోసాకు సంబంధించి రైతులకు మేలు చేసే సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. పథకం విధివిధానాలు ఉపసంఘం చర్చల స్థాయిలోనే ఉన్న కారణంగా తాను ఇంతకు మించి ఏమీ మాట్లాడలేనన్నారు. అలాగే, రాష్ట్రంలోని ప్రతి ఉమ్మడి జిల్లాలో కనీసం ఒక పామాయిల్ ప్యాక్టరీ నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

**యాసంగిలో సుమారు 70 లక్షల ఎకరాల్లో పంటల సాగు**

పంటలు సాగుచేసే భూములకే రైతు భరోసా ఇవ్వాలని ఇప్పటికే ప్రభుత్వం ప్రాథమిక నిర్ణయానికి వచ్చిన నేపథ్యంలో నిధుల సర్దుబాటుపై చర్చ జరుగుతోంది. సంక్రాంతి తర్వాత రైతుభరోసా చెల్లింపులు ప్రారంభిస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. అయితే ఎన్నికల హామీ మేరకు ఎకరానికి రూ.7,500 చొప్పున పంపిణీ చేయాల్సి ఉంది. ఈ యాసంగిలో సుమారు 70 లక్షల ఎకరాల్లో పంటలు సాగవుతాయనే అంచనాలున్నాయి. రైతుభరోసా ఇవ్వాలంటే.. రూ.5,250 కోట్ల నిధులు సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. ధరణి రికార్డుల ప్రకారం రాష్ట్రంలో కోటిన్నర ఎకరాల భూమి వ్యవసాయ భూముల జాబితాలో ఉన్న విషయం విదితమే! అయితే గత ప్రభుత్వం ప్రతి సీజన్‌లోనూ కోటిన్నర ఎకరాలకు రైతుబంధు పంపిణీ చేసింది. ఎకరానికి రూ.5 వేల చొప్పున గత ప్రభుత్వం చెల్లించగా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి రూ.7,500 చొప్పున చెల్లిస్తామని హామీ ఇచ్చింది.

అయితే పంటలు సాగుచేయని భూములకు కూడా గత ప్రభుత్వం రూ. 21,284 కోట్లు చెల్లించిందని అసెంబ్లీలో ప్రభుత్వం ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఈనెల రెండో తేదీన నిర్వహించే మంత్రివర్గ ఉప సంఘం భేటీలో మరోసారి చర్చించిన తర్వాత..4న నిర్వహించే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో రైతు భరోసాపై తుది నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి.

# జలాల్పూర్ చెరువు కట్టకు కంచెల ఏర్పాటుకు రూ 20 లక్షలు మంజూరు

**- చెరువు కట్టను పరిశీలించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**


భూదాన్ పోచంపల్లి: డిసెంబర్ 31,(ప్రజా కలం) అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందడుగు వేస్తుందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని జలాల్పూర్ గ్రామంలో చెరువు కట్టపై ఇటీవల జరిగిన ప్రమాద స్థలాన్ని మంగళవారం ఆయన సందర్శించి పరిశీలించారు ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు .అందుకుగాను రూ 20 లక్షలు నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాక మల్లేశం, సామ మధుసూదన్ రెడ్డి ,తడక రమేష్, గోరంటి శ్రీనివాస్ రెడ్డి ,భారత లవ కుమార్ పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత మాసాన్ని విజయవంతం చేయండి

**- అవగాహన కార్యక్రమాలు, కంటి పరీక్షలు నిర్వహించండి: పొన్నం**

హైదరాబాద్, డిసెంబరు 31: ప్రతి సంవత్సరం జనవరిలో నిర్వహించే జాతీయ రోడ్డు భద్రత మాసాన్ని విజయవంతం చేయాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారుల్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలీసు, విద్యాశాఖతోపాటు ఇతర ప్రభుత్వ విభాగాలు భాగస్వామ్యం కావాలని మంత్రి సూచించారు. బుధవారం నుంచి జరిగే జాతీయ రోడ్డు భద్రత మాసంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఐఏఎస్, ఐపీఎసలు భాగస్వామ్యం అయ్యేలా చూడాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించేందుకు శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు.



**125.50 కోట్ల మంది మహిళలకు రూ. 4225 కోట్ల విలువైన ఉచిత ప్రయాణం**

ప్రజా పాలనలో 2024లో రవాణా శాఖ అత్యుత్తమ పనితీరు కనబర్చిందని మంత్రి పొన్నం ప్రభార్ తెలిపారు. 2024లో రవాణా శాఖ సాధించిన విజయాల్ని మంత్రి వెల్లడించారు. విద్యుత్ వాహన పాలసీలో జీహెచ్ఎంసీ పరిధిలో ఏటా సగటున 5 లక్షల వాహనాలను చేర్చడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామన్నారు. ఇప్పటి వరకు 125.50 కోట్లమంది మహిళలు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని వినియోగించుకున్నారన్నారు. రూ. 4,225 కోట్ల ప్రయాణ ఖర్చులను మహిళలు ఆదా చేసుకున్నారన్నారు.


# విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ,
పాఠకుల విశేష ప్రజాదరణ పొందుతూ
విజయవంతంగా రెండు తెలుగు రాష్ట్రాలలో నడపబడుతున్న
'ప్రజాకలం' తెలుగు దినపత్రికకు
జర్నలిజంపై ఆసక్తి, తెలుగు భాష పట్ల అవగాహన కలిగి
వ్రాయడం, చదవడంతో పాటు ప్రస్తుత సమాజం పట్ల బాధ్యత
కలిగిన విలేకరులు అన్ని జిల్లాల నుండి బ్యూరో ఇన్‌చార్జ్‌లు, స్టాఫ్ రిపోర్టర్లు మండలాల వారిగా కావలెను.

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

తెలంగాణలో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను



సంప్రదించాల్సిన నంబరు:
+91 95535 39999

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను



**గళం మీది కలం మాది**

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, పోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

బుధవారం, జనవరి 1, 2025




## మున్సిపల్ కార్మిక సంఘ నాయకులకు సన్మానం



మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్ 31 (ప్రజా కలం)జగిత్యాల జిల్లా మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా బర్ల లక్ష్మణ్ ఉపాధ్యక్షులుగా తాండ్ర సుమన్ జనరల్ సెక్రెటరీ లంక శ్రీకాంత్ లను ఎన్నుకున్నారు. అందులో భాగంగా మంగళవారం మెట్పల్లి మున్సిపల్ మూడవ వార్డు కౌన్సిలర్ బర్ల మధులత రమేశ్ లు వారిని ఘనంగా సన్మానించారు. అలాగే యువజన అంబేద్కర్ అధ్యక్షులు బర్ల సాయన్న, బర్ల సంతోశ్, రాజు రవి, శంకర్, అజిత్, శేఖర్, లక్ష్మణ్, ప్రదీప్, నాని, రఘు, వంశీ, అమర్, మహేశ్, అరుణ్,ప్రణయ్, శేఖర్, అర్జున్, కిషోర్ బాబు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటిన ఐపిఎస్ విద్యార్థులు




సుల్తానాబాద్,డిసెంబర్ 31:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి సాఫ్ట్ బేస్ పాల్ పోటీలలో ముగ్గురు రజక పథకం సాధించి వారి సత్తా చాటారు.డిసెంబర్ 24,25,26న మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి లో జరిగిన 9వ సాఫ్ట్ బేస్ బాల్ సబ్ జూనియర్స్,యూత్ నేషనల్ ఛాంపియన్షిప్ పోటీలలో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎస్ నిఖిల్,శ్రీయాన్ వర్షిత్, సిహెచ్ వర్షిత్ రజత పతకం సాధించి వారి సత్తా చాటారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయిలో పథకాలు సాధించడం చాలా అభినందనీయమని అన్నారు.క్రీడలలో రాణించడం వలన చదువు పై దృష్టి,క్రమశిక్షణ వెలబడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం,ఇక్బాల్,శివ,సతీష్ తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల ఉదారత

### -మానసిక దివ్యాంగులకు 9వ తరగతి విద్యార్థులు నిత్యవసర వస్తువుల వితరణ




పెద్దపల్లి,డిసెంబర్31:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు తమ ఉదారతను చాటుకున్నారు.ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గాయత్రి విద్యానికేతన్ లోని తొమ్మిదవ తరగతి విద్యార్థులు సమాజానికి తమ వంతుగా కొంచెం మంచి చేయాలని ఉద్దేశంతో డబ్బులు సమకూర్చుకొని మంగళవారం పెద్దపల్లి లోని స్ఫూర్తి మానసిక దివ్యాంగుల కేంద్రంలో బియ్యం,నిత్యావసర వస్తువులు అందజేశారు.9వ తరగతి లోనే వారికి ఇంత మంచి ఆలోచన రావడం ఆ ఆలోచన కార్యరూప%శీ% దాల్చడం,విందు వినోదాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా సమాజానికి తమ వంతుగా మంచి చేయాలని సంకల్పించడం అభినందనీయమని గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యానికేతన్ కరెస్పాండెంట్ రజనీ దేవి,ఉపాధ్యాయురాలు సృజన,పిఈటి స్రవంతి,తదితరులు పాల్గోన్నారు.

## ప్రభుత్వ ప్రధానోపాధ్యాయున్ని విధులు నుంచి తొలగించాలి

### - డీఈఓ కార్యాలయంలో ఏబీవీపీ నేతల ఫిర్యాదు

పెద్దపల్లి,డిసెంబర్ 31:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రెడ్డి ని విధుల నుంచి తొలగించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు జిల్లా విద్యాధికారి కార్యాలయంలో మంగళవారం ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజ శేఖర్ మాట్లాడుతూ పాలకుర్తి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న రవీందర్ రెడ్డి విద్యార్థినీల పట్ల జరిపిన చర్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులకు చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయులే ఇలా ప్రవర్తించడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇలాంటి ఘటనలు పూనరరవృత్తం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు.ఫిర్యాదు చేసిన వారిలో ఎస్ఎఫ్ డి రాష్ట్ర కో కన్వీనర్ మారం సందీప్ నాయకులు విష్ణు,అరవింద్ తదితరులు ఉన్నారు.



### పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల

# సేవలు స్ఫూర్తివంతం

### - పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్ష - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల క్రైమ్, డిసెంబర్ 31 (ప్రజాకలం ప్రతినిధి) : విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న ఎస్.ఐ లు సలీం, అబ్దుల్ రషీద్ ని శాలువా, పులమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసిన ఎస్పీ మంగళవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన ఎస్పీ ఈ కార్యక్రమాన్ని మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో



సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. అనంతరం పదవి విరమణ పొందిన అధికారులను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, సీ.సీ.ఎస్, ఎస్.ఐ రవీందర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్స్ డిమాండ్లను పరిష్కరించాలి



### - రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్ 31 (ప్రజా కలం) కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సీనియర్ సిటీజేన్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళ వారం కోరుట్ల డివిజన్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ డీవిజన్ కార్యాలయంలో డివిజన్,మండల,గ్రామ ప్రతినిధులకు వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011 పై అవగాహన కల్పించారు.అనంతరం అసోసియేషన్ ముద్రించిన 2025 క్యాలెండర్లను, సీనియర్ సిటీజేన్స్ పిలుపు పుస్తకాలను హరి ఆశోక్ కుమార్ ఆవిష్కరించి సంఘ సబ్యుల కు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే గుర్తింపు పొందిన తమ అసోసియేషన్ సేవలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి లు అభినందించా రన్నారు.సీనియర్ సిటీజేన్స్ కోసం ప్రత్యేక సంక్షేమ శాఖ కేంద్రంలో, రాష్ట్రంలో ఏర్పాటు చేయాలన్నారు.వృద్ధుల సమావేశ భవనం కోసం హైదరాబాద్ లో2 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించి,భవన నిర్మాణం కోసం రూ.10 కోట్ల నిధులు కేటాయించాలని ,ఆర్టీసీ బస్సుల్లో వృద్ధులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని,అన్నీ ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యసేవలు అందించాలన్నారు.అన్ని మున్సిపాలిటీల్లో వృద్ధుల కోసం సమీకృత డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని,అసోసియేషన్ కేంద్ర కార్యాలయంకు ప్రభుత్వ భవనం తగు సౌకర్యాలతో కేటాయించాలని,రైల్వే ఛార్జీల్లో వృద్ధులకు ఆపి వేసిన రాయితీలు పునరుద్ధరించాలని, పెన్షనర్ల కు ఆదాయపు పన్ను రద్దు చేయాలని,తల్లిదండ్రుల, వృద్ధుల పోషణ సంక్షేమ చట్టము 2007 లో ప్రతిపాదించిన సవరణ బిల్లు 2019 ని కేంద్రం పార్లమెంట్ లో పెట్టి ఆమోదింప జేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్ర మంలో , జిల్లా కౌన్సెలింగ్ అధికారి పి.సి. హన్మంత్ రెడ్డి, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు, డివిజన్ కౌన్సెలింగ్ అధికారి పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, కోశాధికారి నల్ల లక్ష్మీ నారాయణ,ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫోద్దీన్ , సంయుక్త కార్యదర్శి టి.రాజయ్య, కథలాపూర్ అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, కార్యదర్శి అల్లూరి బాపు రెడ్డి,మేడి పల్లి అధ్యక్షుడు వి.గోవర్ధన్ రావు, కార్యదర్శి ఎం.డి.బురానోద్దీన్,కోరుట్ల,కథలాపూర్,మేడిపల్లి మండలాల ,గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు

### మంగపేట ఎస్ఐ టివిఆర్ సూరి

మంగపేట డిసెంబర్ 31(ప్రజా కలం ప్రతినిధి) నూతన సంవత్సర వేడుకలను మండల ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలి . వేడుకలను నిర్వహించుకునే వారు జాగ్రత్తలు పాటించాలని, ప్రమాదాలకు దూరంగా ఉంటూ పిల్లలు పెద్దలు అందరూ వారి ఇండ్లలో ఉత్సవాలు జరుపుకోవాలని మంగపేట ఎస్ఐ టివిఆర్ సూరి అన్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని డిసెంబర్ 31 రాత్రి వేడుకలు, నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మండల పోలీస్ యంత్రాంగం మొత్తం ముఖ్యంగా పటిష్ఠమైన బందోబస్త్, నిత్యం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామీణా ప్రాంతాల్లోను డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించ బడుతాయని అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు మైనర్స్ కు వాహనాలు ఇవ్వవద్దు టపాసులు డీజే లు నిషేధం మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు వేగంగా నడపవద్దు రహదారులు బ్లాక్ చేసి ఉత్సవాలు చేయవద్దు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించవద్దు ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం వేడుకలలో నిషేదిత డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయించిన వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది బహిరంగ ప్రదేశాల్లో ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడతాం ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించి అంక్షలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ సూరి అన్నారు.




## కేరళ స్కూల్లో నూతన సంవత్సర వేడుకలు

రుద్రంగి, డిసెంబర్ 31, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని కేరళ గ్లోబల్ హైస్కూల్లో నూతన సంవత్సర వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భముగా కరస్పాండెంట్ బాబు నంబియార్ రుద్రంగి మండల ప్రజలందరికీ. మరియు తల్లిదండ్రులకు విద్యార్థిని విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లతికా, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సుజిత్ రావ్ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ



మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్ 31 (ప్రజా కలం)కాంగ్రెస్ సీనియర్ నాయకులు , పిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు జన్మదిన సందర్భంగా విద్యార్థులకు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ నోటు బుక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ సుజిత్ రావు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు, రానున్న కాలంలో రాజకీయంగా మరింత ఎదకాలన్నారు. మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కూతుబ్ పాషా,రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, నియోజకవర్గ ఎన్ ఎస్ యూ ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అమ్ముల పవన్,పట్టణ ఎన్ ఎస్ యూ ఐ ఉపాధ్యక్షులు సమీర్ సర్కార్,ముద్దం ప్రశాంత్, మాజీద్, జీదుల శ్రీలోక్ మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి దామెర రాజశేఖర్ రెడ్డి,నియోజకవర్గ ఎన్ ఎస్ యూ ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్,మల్లాపూర్ మండల ఫిషర్మన్ అధ్యక్షులు రొద్ద రాజు,ఇబ్రహీంపట్నం మండల ఫిషర్మన్ అధ్యక్షులు మగ్గిడి నందం,కల్లెడ గంగాధర్,యండి జఫర్ బైండ్ల శ్రీకాంత్, పొన్నం భూమనందం,ఇప్పపల్లి గణేశ్, మామిడి రాజశేఖర్ రెడ్డి,గోపిడి నరేశ్,సాల్ల సునీల్,మహమ్మద్ రహీమ్,దామ రాజేశ్,దండవేణి నర్సయ్య,బద్దం అశోక్ రెడ్డి,శంకర్,మైస ఉమేశ్, ముద్దం ప్రశాంత్,నల్లపు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### వేసవి లోపు ఒక వైపు కునారం

## రైల్వే ప్లైఓవర్ బ్రిడ్జి సిద్ధం

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### పెండింగ్ భూ సేకరణ డిమాండ్ నోటీస్ వెంటనే జారీ చేయాలి


### పెద్దపల్లి కూనారం ఆర్.ఓ.బీ పనులు పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి,డిసెంబర్ 31:(ప్రజాకలం ప్రతినిధి)రాబోయే వేసవి లోపు పెద్దపల్లి కూనారం రైల్వే పై ఓవర్ బ్రిడ్జీ ఒక వైపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి కూనారం రైల్వే పై ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 119 కోట్ల 50 లక్షల వ్యయంతో పెద్దపల్లి కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రభుత్వం నిర్మిస్తుందని తెలిపారు.పెద్దపల్లి కూనారం ఆర్.ఓ.బీ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన పెండింగ్ భూ సేకరణ డిమాండ్ నోటీస్ జనరేట్ చేసి ఆర్ అండ్ బి అధికారులకు అప్పగించాలని కలెక్టర్ సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలైన నేపథ్యంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని,వచ్చే వేసవి కాలం లోపు కనీసం ఒకవైపు ఆర్.ఓ.బీ పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకుని రావాలని కలెక్టర్ ఆదేశించారు.రైల్వే ఓవర్ బ్రిడ్జికి సంబంధించిన సర్వీస్ రోడ్డు పనులు సమాంతరంగా జరగాలని,వీటిని వేసవి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈఈ ఆర్ బీ.భావ్ సింగ్,తహసిల్దార్ రాజ్ కుమార్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవ సహకార సంఘం ఎన్నికలలో ముత్యాల రమేష్ ఘన విజయం





మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్ 31 (ప్రజా కలం)నాయి బ్రాహ్మణ సేవ సహకార సంఘం ఎన్నికలలో ముత్యాల రమేష్ ఘన విజయం సాధించారు. వారు గతంలో కూడా ఎనిమిది సంవత్సరాలుగా అధ్యక్ష పదవిలో కొనసాతున్నారు. ఇప్పుడు మళ్లీ ఆరు సంవత్సరాల తర్వాత మళ్లీ అధ్యక్షులుగా గెలుపొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయానికి కృషి చేసిన సంఘ సభ్యులందరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోని సంఘాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని వారు అన్నారు.

# మళ్లీ కవ్విస్తున్న చైనా

భారత్ అభివృద్ధి చెందుతున్న విషయాన్ని చైనా జీర్ణించుకోలేకపోతోంది భారత్‌ను ఇబ్బందులు పెట్టే చర్యలకు చైనా సిద్ధమవుతోంది. ఒకవైపు భారత్ సరిహద్దు దేశాలను చంకనెత్తుకొని, రెచ్చగొడుతూనే.. మరోవైపు, భారత్‌ను పరోక్షంగా ఇబ్బందులు పెట్టే చర్యలు చేస్తోంది. భారత సరిహద్దుకు సమీపంలో బ్రహ్మపుత్ర నదిపై ప్రపంచంలోనే అతి పెద్ద హైడ్రోపవర్ డ్యామ్‌ను నిర్మిస్తోంది. దీనితో, భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలైన అసోం, అరుణాచల్‌ప్రదేశ్‌లు ప్రమాదంలో పడే అవకాశం ఉంది. చైనా వంకర బుద్ధి ఎప్పటికీ మారదేమో అన్నట్లే ఉంది. స్నేహం నటిస్తూనే గోతులు తీయడంలో చైనా చాకచక్యంగా వ్యవహరిస్తోంది. ఇటీవల, భారత్, చైనా బోర్డర్‌లో ఉన్న ఉద్రిక్తతలపై శాంతి ఒప్పందానికి ఓకే చెప్పిన చైనా.. ఆ తర్వాత, తన అసలు రూపాన్ని బయటపెట్టింది. ఇప్పటికే పాకిస్తాన్‌తో సన్నిహిత సంబంధాలను కొనసాగిస్తున్న చైనా.. భారత్‌ను ఇబ్బంది పెట్టే విధంగా పాకిస్తాన్ నడుచుకోడానికి ఉసిగొల్పుతుంది. తాజాగా బంగ్లాదేశ్‌లో నెలకొన్న అంతర్గత సమస్య వెనుక కూడా చైనా కుట్ర దాగి ఉందనీ.. భారత్‌తో ఉన్న సత్సంబంధాలు క్షీణించేలా చైనా పావులు కదిపిందనే ప్రచారం జరుగుతోంది. మాల్దీవుల్ని, శ్రీలంకను కూడా కంట్రోల్ చేసే దిశగా చర్యలు చేపట్టింది. ఒకవైపు భారతదేశం చుట్టూ ఉన్న దేశాలతో వ్యాపార, వాణిజ్య, దౌత్యపరమైన సత్సంబంధాలను కొనసాగిస్తూ ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేస్తూనే.. మరోవైపు యుద్ధం వస్తే భారత్‌ను ఇక్కట్లకు గురి చేసే కీలక నిర్ణయాన్ని చైనా తీసుకుంటోంది. అరుణాచల్ ప్రదేశ్‌కు దగ్గరగా బ్రహ్మపుత్ర నదిపై అతిపెద్ద డ్యామ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ప్రపంచంలోనే అతిపెద్ద జల విద్యుత్తు డ్యామ్‌గా పేరున్న ఈ డ్యామ్.. త్రీ గోర్జెస్ డ్యామ్ కంటే మూడు రెట్లు పెద్దదిగా నిర్మించనుంది. తాజాగా, ఈ డ్యామ్ నిర్మాణానికి చైనా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. టిబెట్ ప్రాంతంలో భారత సరిహద్దుకు సమీపంలో ఈ డ్యామ్ నిర్మించేందుకు చైనా సిద్ధమవుతోంది. టిబెట్ తూర్పు అంచులో ఉన్న యార్లగు జాంగ్పో నది దిగువ భాగంలో ఈ జలాశయాన్ని నిర్మించనున్నట్లు చైనా మీడియాలో కథనాలు వెలువడ్డాయి. 137 బిలియన్ డాలర్ల వ్యయంతో ప్రపంచంలోనే అతిపెద్దన్నా ప్రాజెక్టుగా ఈ డ్యామ్ నిలుస్తుందని పేర్కొంటున్నారు. ఈ ప్రాజెక్టు విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యం 300 బిలియన్ కిలోవాట్ అవర్స్ అని.. 2020లో చైనా పవర్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ అంచనా వేసింది. ప్రస్తుతం చైనాలో ఉన్న అతిపెద్దదైన త్రీ గోర్జెస్ డ్యామ్ సామర్థ్యం 88.2 విలియం కిలోవాట్ అవర్స్. అంటే కొత్త డ్యామ్ సామర్థ్యం దానికి మూడు రెట్లు అధికం. హిమాలయాల్లో పుట్టిన బ్రహ్మపుత్ర నది భారత్‌లోకి ప్రవేశించే ముందు అర్ధచంద్రాకారంలో వంగి ప్రవహిస్తుంది. నది పెద్ద యూటర్న్ తీసుకొని ఆరుణాచల్ ప్రదేశ్, అసోం గుండా బంగ్లాదేశ్‌లోకి ప్రవేశిస్తుంది. యూటర్న్ తీసుకునే ప్రాంతంలో భారీ లోయ దగ్గర ఈ డ్యామ్ నిర్మించాలని చైనా నిర్ణయించింది. 137 బిలియన్ డాలర్ల ఖర్చుతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టు ప్రపంచంలోనే అతి ఖరీదైన, భారీ ప్రాజెక్టుగా నిలుస్తుంది. అలాగే, బ్రహ్మపుత్ర నది అరుణాచల్‌ప్రదేశ్‌లో ప్రవేశించడానికి ముందు సుమారు 3 వేల మీటర్ల దిగువకు ప్రవహిస్తుంది. ఇక్కడ ప్రాజెక్టు నిర్మిస్తే భౌగోళికంగానూ చైనాకు అనుకూలంగా ఉంటుంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ విద్యుత్‌ను ఉత్పత్తి చేసే వీలుండటం వల్ల ఇక్కడే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని చైనా భావిస్తున్నట్లు తెలుస్తోంది. యార్లాంగ్ జాంబ్పో నదిపై ప్రాజెక్టు నిర్మించాలని అనుకుంటున్న ప్రాంతం ప్రపంచంలోనే అత్యధిక జల విద్యుత్తును ఉత్పత్తి చేయగలిగే అవకాశం ఉన్నవాటిలో ఒకటి అని చైనా పవర్ కన్‌స్ట్రక్షన్ అంచనా వేసినట్లు తెలుస్తోంది. అయితే, జల విద్యుత్ ఉత్పత్తి కోసం బ్రహ్మపుత్ర నదిలోని సగం నీటిని దారి మళ్లించేందుకు 20 కిలోమీటర్ల పొడవైన సొరంగాలు? నాలుగు నుంచి ఆరు వరకు తవ్వాలని చైనా ప్లాన్ వేస్తోంది. నమ్ చా బార్వా కొండల్లో తవ్వే ఈ సొరంగాలు ద్వారా సెకనుకు 2000 క్యూబిక్ మీటర్ల నీరు ప్రవహిస్తుంది. రక్షణ పరంగాను భారత్‌కు సమస్యలు పొంచి ఉన్నాయి. ఒకవేళ యుద్ధ పరిస్థితులు తలెత్తితే ప్రాజెక్టులో నిలువ చేసిన నీటిని ఒకేసారి విడుదల చేసి చైనా వాటర్ బాంబుగా ఉపయోగించే ప్రమాదం కూడా ఉందని నిపుణులు అంటున్నారు. అంత ఎత్తు నుంచి నీటిని విడుదల చేస్తే, భారత్‌లో ఈశాన్య ప్రాంతం అల్ల కల్లోలం అవుతుంది. అసోం, అరుణాచల్ వంటి రాష్ట్రాలు పూర్తిగా జల సమాధి అయ్యే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలోనే ఈ ప్రాజెక్టు నిర్మాణంపై ఆందోళన వ్యక్తం అవుతోంది. ప్రధాన నదుల్లో ఒకటైన బ్రహ్మపుత్ర నదిపై భారీ జల విద్యుత్ డ్యామ్ నిర్మాణంపై జిన్‌పింగ్ చాలా కాలంగా ప్లాన్లు గీస్తున్నారు. భారత్‌కు నష్టమని తెలిసినప్పటికీ సూపర్ డ్యామ్ నిర్మాణానికి తయారయ్యారు. గత కొన్నాళ్లుగా ఈ వ్యవహారంలో స్తబ్ధుగాఉన్న చైనా ఇప్పుడు ఆ దిశగా చర్యలు వేగవంతం చేసింది. ఈ మేరకు ఆస్ట్రేలియన్ స్ట్రాటజిక్ పాలసీ ఇన్‌స్టిట్యూట్ ఓ నివేదికను విడుదల చేసింది. చైనా ఎత్తుగడలకు సంబంధించిన కీలక అంశాలను ఈ నివేదికలో పొందుపరిచింది. ఈ నిర్మాణంలో సవాళ్లను కూడా ఇందులో పేర్కొన్నారు. బ్రహ్మపుత్ర నదిపై ఇలాంటి భారీ డ్యామ్ నిర్మాణం భూకంపాలకు గురయ్యే టెక్టోనిక్ ప్లేట్ సరిహద్దులో ఉందని తెలుస్తోంది. టిబెటన్ పీఠభూమి టెక్టోనిక్ ప్లేట్‌ల పైన దాని స్థానం కారణంగా తరచుగా భూకంప కార్యకలాపాలకు లోనయ్యే అవకాశం ఉంది. కాబట్టి, ఈ డ్యామ్ నిర్మాణంలో భారీ ఇంజనీరింగ్ ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశం కనిపిస్తోంది. ఇక, బ్రహ్మపుత్ర టిబెటన్ పీఠభూమి మీదుగా ప్రవహిస్తుంది. భారతదేశంలోకి ప్రవేశించే ముందు 25 వేల 154 అడుగుల అసాధారణ నిలువుగా ప్రపంచంలోని లోతైన లోయలో ప్రవహిస్తుంది. ఇక, 60 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగే ఈ మెగా ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే దిగువ ప్రాంతాలకు నీటికి కొరత ఏర్పడుతుందనే ఆందోళనలు ఉన్నాయి. అంతే కాకుండా వరదలు వంటివి సంభవించినప్పుడు గేట్లు ఎత్తేస్తే దిగువ ప్రాంతాలు కొట్టుకొని పోయే ప్రమాదం కూడా ఉంది. ఇంత ప్రమాదకర పరిస్థితుల్లో కూడా? ఈ ప్రాజెక్టు గురించి ఇప్పటివరకు భారత్‌కి చైనా ఎలాంటి సమాచారం అందించలేదు. ఇక, చైనా అభివృద్ధి పేరుతో చేపట్టిన మొత్తం 60 ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతిపాదనల్లో ఇది కూడా ఒకటి. ఇక, అరుణాచల్ ప్రదేశ్‌లో సియాంగ్ నదిగా పేర్కొనే బ్రహ్మపుత్రా నదిని సజీవంగా ఉంచాలనే డిమాండ్ అరుణాచల్ ప్రభుత్వం ఎప్పటి నుండో చేస్తోంది. చైనా ఈ నది ప్రవాహాన్ని మళ్లిస్తే, సియాంగ్ సైజు తగ్గిపోతుందనీ.. పెద్ద మొత్తంలో విడుదలయ్యే వరద నీటికి సియాంగ్ లోయ తీవ్రంగా ప్రభావితం కానుందనే ఆందోళనలు పెరుగుతున్నాయి. ఇక, అస్సాం, బంగ్లాదేశ్ కూడా వరదల్లో చిక్కుకునే ప్రమాదం ఉంద గనుక.. ఈ ప్రాంతాల్లో భారీ వరదలు సంభవిస్తాయి. అందుకే, అధిక నీటి విడుదలను అడ్డుకోడానికి భారత్ పెద్ద పెద్ద నిర్మాణాలు కూడా చేయాల్సిన అవసరం వస్తోంది, అలాగే, ఎగువ ప్రాంతంలో ఉన్న చైనా, డ్యామ్ నిర్మాణంలో ఏకపక్షంగా వ్యవహరిస్తోంది కాబట్టి అరుణాచల్ ప్రదేశ్‌లో చైనా దూకుడు అడ్డుకట్ట వేయడానికి భారత్ కూడా సాంకేతిక, వనరుల విషయంలో తన సామర్థ్యాన్ని పెంచుకునే ప్రయత్నాలు చేస్తోంది.

## ఘనంగా కల్వకుంట్ల సుజిత్ రావు జన్మదిన వేడుకలు



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 31( ప్రజా కలం ప్రతినిధి ) మండల్ కేంద్రం లో టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు. పుట్టినరోజు వేడుకలు జరపడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో నియోజకవర్గ ఉపాధ్యక్షులు దీపక్ రాజ్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్ ఫిషర్మెన్ మండల్ అధ్యక్షులు మగ్గిడి నంద కిషోర్ సీనియర్ నాయకులు బైండ్ల శ్రీకాంత్,సల్ల సునీల్, బుడత సుదర్శన్, మల్లేష్ యాదవ్, ఎన్ ఎస్ యు ఐ శ్రీకాంత్, దినేష్, నవీన్ రాము, సాగర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాకలం
◆ ఉమ్మడి కరీంనగర్ ◆
బుధవారం, జనవరి 1, 2025
కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి



# సమగ్ర శిక్షణ ఉద్యోగులపై కాంగ్రెస్ సర్కారు కక్షసాధింపు

### - ఉద్యోగాలు రెగ్యులర్ చేసేవరకు అండగా ఉంటాం
### - దీక్షకు మద్దతు తెలిపిన బిజెపి నేత లావణ్య





పెద్దపల్లి,డిసెంబర్31:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

రాష్ట్రంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు అందరిని రెగ్యులరైజ్ చేస్తామని ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చ రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత కొన్నిరోజులుగా సమగ్ర శిక్షణ కాంట్రాక్టు ఉద్యోగులు చేస్తున్న ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు సోమారపు లావణ్య ప్రకటించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల్లో విద్యాశాఖ అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన సమగ్ర శిఖ్షణ అభియానులో భాగంగా భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయ్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టి పెద్దమొత్తంలో నిధులు కేటాయించారని తెలిపారు. ఇందుకోసం ఆయా రాష్ట్రాలకు ఉద్యోగులను నియమించుకునే వెసులుబాటును కల్పించారని గుర్తు చేశారు. అయితే చాలాకాలంగా కాంట్రాక్టు ఉద్యోగులతో నెట్టుకొస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు వారిని రెగ్యులరైజ్ చేయడంలో పూర్తిగా విఫలం అయ్యాయని దుయ్యబట్టారు. క్రితం ఏడాది ఎన్నికల ప్రచార సభల్లో సమగ్ర శిక్షణలో ఉన్న ఒప్పంద ఉద్యోగులను రెగ్యూలరైజ్ చేస్తామని ఊదరగొట్టిన ప్రస్తుత ముఖ్యమంత్రికి నెలరోజులుగా చేస్తున్న ఆందోళన కనిపించడం లేదా అని నిలదీశారు. ఉద్యమంలో పాల్గొంటున్న ఉద్యోగులను బెదిరింపులకు గురిచేయడం సిగ్గుచేటని విమర్శించారు.

న్యాయమైన డిమాండ్ల సాధనకోసం చేస్తున ఉద్యోగుల పట్ల కక్ష్యసాధింపు ధోరణిని విడనాడాలని హితవు పలికారు. పనికి సరిపడా వేతనం కల్పించి,ఉద్యోగ భద్రత కల్పించాలని లావణ్య డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమగ్ర శిక్షణ ఉద్యోగులతో కలిసి భారీ ఉద్యమాలకు శ్రీకారం చుడతమాని ఆమె హెచ్చరించారు.

# టీబీ రహిత సమాజ నిర్మాణం అందరి బాధ్యత

### - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీమతి అన్న ప్రసన్న కుమారి



పెద్దపల్లి,డిసెంబర్ 31:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

టీబీ రహిత సమాజం నిర్మాణం ప్రజలందరి బాధ్యత అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీమతి అన్న ప్రసన్న కుమారి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నిక్షయ్ శిబిర్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి మండలం రాఘవపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని భోజన్నపేటలో గ్రామంలో జరుగుతున్నటువంటి నిక్షయ్ శిబిర్ 100 రోజుల కార్యక్రమాన్ని మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ ప్రసన్న కుమారి మాట్లాడుతూ దేశంలో టీబీని పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో 9 జిల్లాల్లో పైలట్ కార్యక్రమం కింద నిక్షయ్ శిబిర్ 100 రోజుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ కింద పెద్దపల్లి జిల్లాలో భోజన్నపేటలో గ్రామంలో అనువమానితులను పరీక్షించారు. టీబీ లక్షణాలు గుర్తిస్తే నేరుగా వాహనాల్లో వారిని ఆసుపత్రికి తరలించి మరిన్ని వైద్య పరీక్షల అనంతరం అవసరమున్న వారికి మందులు పంపిణీ చేస్తామన్నారు. ఒక ప్రాంతంలో కొంతమంది ఉంటే నేరుగా మొబైల్ వాహనం ద్వారా అక్కడే పరీక్షలు చేసే వెసులుబాటు ఉందన్నారు. టీబీ నియంత్రణ,నివారణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి టీబీ యూనిట్ సీనియర్ చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి. ఎంఎల్ హెచ్ పి. డాక్టర్ శ్రీహర్ష, హెచ్. ఈ. ఓ సాంబయ్య, ఏఎన్ఎంకె సరోజ,ఆశ, లక్ష్మి,ఆశా కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై నిఘా









### నియంత్రణకు చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయాలి
### జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్
### ఇసుక రీచ్ లను పరిశీలించిన కలెక్టర్

మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్ 31 (ప్రజా కలం) ఇసుక రీచ్ ల నుండి అక్రమంగా తరలించే ఇసుక రవాణాపై నిఘా పెట్టాలని సంబంధిత అధికారులకు జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. మల్లాపూర్, మెట్ పెల్లి మండలంలో ఉన్న ఇసుక రిచ్ వాగులను జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్ పరిశీలించారు. మంగళవారం మల్లాపూర్ మండలం సాతారం గ్రామం, మెట్ పెల్లి మండలం ఆత్మకూర్ గ్రామంలో ఉన్న ఇసుక రిచ్ వాగులను ఆర్డీవో శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పాలసీ ప్రకారం మాత్రమే ఇసుక రవాణా జరగాలని తెలిపారు. అక్రమ ఇసుక రవాణా జరగకుండా పక్కాగా చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి భద్రత ఏర్పాటు చేయాలని మైనింగ్ అధికారులకు ఆదేశించారు. ఏర్పాటు చేసిన ఇసుక రిచ్ ల ద్వారా మాత్రమే ఇసుక రవాణా చేయాలని తెలిపారు. అలాగే తహసీల్దార్ ల సిబ్బంది అక్రమ ఇసుక రవాణా జరగకుండా ఎప్పటికపుడు నిఘా ఉంచాలని తెలిపారు. అలాగే అధికారుల సమన్వయం చేసుకుంటూ అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వాహనాలు పట్టుకుని సీజ్ చేయాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట, ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా మైనింగ్ అధికారి జై సింగ్ తహసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి

### ఇందిరమ్మ ఇళ్ల సర్వే సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్ 31 (ప్రజా కలం) మల్లాపూర్ మండలం రేగుంట గ్రామంలో పలు వార్డులో ఇళ్లులేని నిరు పేదలు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా సర్వే సిబ్బంది చేస్తున్న ఇంటింటి సర్వేను మంగళవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తనిఖీ చేశారు. యాప్ ద్వారా సర్వే చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హత గల నిరుపేద కుటుంబంలకు గుర్తించి మంజూరు చేస్తాను అన్నరు. రేగుంట గ్రామాలు సర్వే చేసిన సరళిని పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులు యొక్క వివరాలను యాప్ ద్వారా పొందుపరుస్తున్న వివరాల నమోదు ప్రక్రియను స్వయంగా పరిశీలించి. కలెక్టరు దగ్గర ఉండి వివరాలను నమోదు చేపించి త్వరితగతిన సర్వేని పూర్తి చేయాలని తెలిపారు. కలెక్టర్ వెంట, ఆర్డీవో శ్రీనివాస్,తహసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ (కతర్ ) నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



జగిత్యాల డిసెంబర్ 31(ప్రజాకలం జిల్లా ప్రతినిధి): మంగళవారం రోజు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారి చేతుల మీదుగా టీపీసీసీ (ఖతార్) నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఖతార్ నుండి క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం చేసినందుకు చాల సంతోషం అని, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరారు ఇలాంటి కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తన మద్దతు ఉంటది అని చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి సహకరించిన టీపీసీసీ ఖతార్ కన్వీనర్ ఖాజా నిజాముద్దీన్ ని, వినయ్ సిద్ధం ని అభినందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఖాజా నజీమొద్దీన్,యండి జమీల్, నర్సయ్య, దేవేందర్, ప్రసాద్, జావిద్ తదితరులు పాల్గొన్నారు

# నియోజకవర్గ అభివృద్ధికి 'కల్వకుంట్ల' సేవలు అభినందనీయం

### కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబొద్దిన్ పాషా



మెట్ పల్లి : ప్రతినిధి డిసెంబర్ 31 (ప్రజా కలం) కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి టీపీసీసీ నాయకులు కల్వకుంట్ల సుజీత్ రావు అందిస్తున్న సేవలు అభినందనీయమని, వారి సేవలు ఇదేవిధంగా కొనసాగాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబొద్దిన్ పాషా అన్నారు. మంగళవారం టీపీసీసీ నాయకులు కల్వకుంట్ల సుజీత్ రావు జన్మదినం సందర్భంగా ఆయనను కలిసిన కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబొద్దిన్ పాషా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీపీసీసీ నాయకులు కల్వకుంట్ల సుజీత్ రావు చిత్రంతో ప్రత్యేకంగా రూపొందించిన పొటో ఫ్రేంను ఏఎంసి చైర్మన్ కూన గోవర్ధన్ తో కలిసి గిఫ్ట్ గా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సహకారంతో కోరుట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి టీపీసీసీ నాయకులు కల్వకుంట్ల సుజీత్ రావు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రధానంగా అర్హులైన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడానికి తన వంతు సహకారాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా కోరుట్ల నియోజకవర్గంలో అవసరమైన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, ఎల్ఓసీ చెక్కులు అందించడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గంలోని గ్రామాలు, వార్డులు, పట్టణాలు ఇలా అన్ని ప్రాంతాల్లో అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నారని అన్నారు. నియోజవర్గంలో అపరిష్కృత సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళుతుండడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా కోరుట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి టీపీసీసీ నాయకులు కల్వకుంట్ల సుజీత్ రావు అన్ని రకాల సహకారం అందిస్తారని ఆశ భావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల నుండి ఆయనకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి తాము సైతం భాగస్వాములు అవుతుండడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఆయన ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆ దేవుని కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో టిపిసిసి ఫిషర్ మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు అందే మారుతి బాపూజీ. సోషల్ మీడియా జిల్లా కోన రాకేష్ నాయకులు వెంకటగిరి. మొగిలి రాజేందర్ శీను అన్వర్ అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు

# రామగుండం నగర పాలక సంస్థ ఉన్నట్టా లేనట్టా..

- లక్షల రూపాయలతో ఫ్రీజర్లను, వాహనాలను కొనుగోలు చేయడం మూలన పడేయడం అలవాటుగా మారింది
- పరిశుద్ధ్య కార్మికుల బెల్లం ఇవ్వకుండా అసాంఘిక శక్తులకు సరఫరా చేస్తున్నారా?
- కార్పొరేషన్ కార్యాలయం లో ఫ్రీజర్లుకు, వాహనాలకు పూజ చేసి నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపిన స్వచ్ఛంధ సంఘాల ఐక్య వేదిక







గోదావరిఖని, డిసెంబర్ 31: (ప్రజా కలం ప్రతినిధి)

రామగుండం నగరపాలక సంస్థ కేవలం పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగానే ఉంది తప్ప ఎలాంటి అభివృద్ధి చేయని నగరపాలక సంస్థ ఉన్నా లేనట్లే అని లక్షల రూపాయలతో ఫ్రీజర్లు, వాహనాలు కొనుగోలు చేసి మూలన పడేయడం పట్ల స్వచ్ఛంద సంఘాల ఐక్యవేదిక నిర్వాహకులు మంగళవారం కార్పొరేషన్ కార్యాలయంలో మూలన పడేసిన డెడ్ బాడీ ఫ్రీజర్లకు, నూతనంగా కొనుగోలు చేసిన ఆటో ట్రాలీలు, ట్రాక్టర్లకు వినూత్నంగా నల్ల బ్యాడ్జీలు ధరించి పూజలు చేసి హారతి ఇచ్చి వినూత్నంగా నిరసన తెలియజేయడం జరిగింది. అనంతరం స్వచ్ఛంధ సంఘాల ఐక్య వేదిక అధ్యకులు మంచీకట్ల దయాకర్, మద్దెల దినేష్ లు మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాల క్రింద రామగుండం నగరపాలక సంస్థ ఐఏఎస్ కమిషనర్ ఉన్నప్పుడు వైకుంఠ రధాలు, వాహనాలు, వాటితో పాటు ఫ్రీజర్లును నాడు ప్రజా పోరాటాలు చేసి నగరపాలక సంస్థ ద్వారా కొనుగోలు చేపించడం జరిగిందన్నారు. వైకుంఠ రథాలు ప్రజలకు అందుబాటులో ఉన్నప్పటికీ ఫ్రీజర్లు మాత్రం ఒక మూలన పడేసి వాటిని పట్టించుకునే వారే కరువైనారని అనేకసార్లు కమిషనర్ దృష్టికి పరిశుద్ధ విభాగం అధికారులకు ఇన్చార్జి కమిషనర్ కు ఫిర్యాదు చేసిన ఇప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. గోదావరిఖని ప్రాంతంలో వివిధ పరిశ్రమలలో కూలి నాలి చేసుకొని దురదృష్టశాత్తు ఎవరైనా మృతి చెందితే కనీస ఫ్రీజర్ లేని పరిస్థితి ఏర్పడుతుందని ఒకవేళ ఫ్రీజర్ ప్రైవేట్ సంస్థల ద్వారా కిరాయి తెచ్చుకుంటే రెండు నుంచి నాలుగు వేల వరకు ఆర్థిక భారం పడుతుందని, అదే మున్సిపల్ లో ఉన్నటువంటి ఫ్రీజర్లు తీసుకెళ్తే ఉచితంగా ప్రజలకు అందుతుంది కదా అని కొనుగోలు చేపిస్తే వాటిని మరమ్మత్తులు చేయకుండా శిథిలావస్థకు చేరే విధంగా చేయడం దురదృష్టకరమని వారు అన్నారు. ఇప్పటికైనా వాటిని వినియోగంలోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. పారిశుద్య విభాగానికి సంబంధించి వివిధ రకాల వాహనాలు ట్రాక్టర్లు గాని, ఆటో ట్రాలీలు గాని పూర్తిగా మరమ్మత్తులకు నోచుకోకుండా వాటి లైఫ్ సర్వీస్ అయిపోయినాయి కానీ, డ్రైవర్లతో వాటిని నడిపిస్తూ డ్రైవర్లకు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని మా వంతుగా పోరాటాలు చేసి అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని దానితో సంబంధించిన శాఖ అధికారులు స్పందించి నూతన వాహనాలు ట్రాక్టర్లు, ట్రాలీలు కొనుగోలు చేసి అలంకారణప్రయంగా పెట్టారు తప్ప ఇంతవరకు వాటిని వినియోగంలోకి తీసుకురాకపోవడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కాని పరిస్థితి ఒకవైపు చెడిపోయిన ట్రాక్టర్లు తో డ్రైవర్లు అన్ని రకాలుగా శారీరకంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సంబంధించిన శాఖ అధికారులు స్పందించి ఫ్రీజర్లు, నూతనంగా కొలుగోలు చేసిన వాహనాలు వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా గత మూడు సంవత్సరాల నుంచి పారిశుధ్య కార్మికులకు ఎలాంటి బట్టలు చెప్పులు బెల్లం, చీపురు కట్టలు ఇంకా ఇతరత్రా పనిముట్లు సామాగ్రి ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తూ వారిని ఇబ్బంది పెడుతున్నారని బెల్లం కొంతమంది గుడుంబా విక్రయించే వారితో కుమ్మక్కైనారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని వాటిని కార్యాలయం నుండి ఇతర అసాంఘిక శక్తులకు సాగనంపడం దురదృష్టకరమని, పారిశుద్ధ కార్మికులకు బెల్లం ఇవ్వకుండా పూర్తిగా చెడి పోయిందని పడేస్తున్నారా లేక గుడుంబా తయారు చేసే మాఫియాలకు అమ్ముకుంటున్నారా అని వారు ప్రశ్నించారు. పారిశుద్ధ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు అవినీతి మత్తులో తూలుతూ అన్ని రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారని, పారిశుద్ధ కార్మికులకు అండగా స్వచ్ఛంధ సంఘాల ఐక్యవేదిక నిర్వాహకులు ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంఘాల ఐక్యవేదిక నిర్వాహకులు గోలివాడ చంద్రకళ, సీసిమా, కంది సుజాత, రమా, కొమ్మ చందు యాదవ్, సుద్దాల అణురాజ్, శిరీష, రాజు కుమార్, శెంశర్, శ్రీనివాస్ తొ పాటు తదితరుల పాల్గోన్నారు.

## ముగ్గురు బాధిత బాలికలకు ఒక్కొక్కరికి
# 2 లక్షల రూపాయలు పరిహారం

జగిత్యాల క్రైమ్, డిసెంబర్ 31 (ప్రజాకలం ప్రతినిధి) : గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిదిలోనికి చెందిన ముగ్గురు మైనర్ బాలికల పై నిందితుడు శివరాత్రి ముత్తయ్య అనే వ్యక్తి అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడిపై పోక్సో చట్టం కింద గొల్లపల్లి పోలీస్ స్టేషన్ లో అప్పటి ఎస్సై నరేష్ కేసు నమోదు చేయగా డిఎస్పి లు వెంకటస్వామి, రఘు చంధర్ కేసును విచారించడం జరిగింది. జిల్లా ఎస్పి ఆదేశాలమేరకు విచారణను వేగవంతం చేసిన పోలీసులు ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కి ఆధారాలు సమర్పించ గా పిపి కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షలను ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన న్యాయమూర్తి నీలిమ మంగళవారం నిందితుని పై నేరం రుజువు కాగా నిందితుడికి ఒక్కొక్క కేసుకు 20 సంవత్సరాల చొప్పున మొత్తం 60 సంవత్సరములు కఠిన కారాగార జైలు శిక్ష కారగార శిక్ష మరియు 1000/- జరిమాన, బాధిత బాలికలకు ఒక్కొక్కరికి 2 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ వేగవంతగా జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటం పడటం లో కృషి చేసిన పీపీ రామకృష్ణ రావు, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ డీఎస్పీలు రఘు చంధర్, వెంకటస్వామి, ఎస్.ఐలు సతీష్, నరేష్, కోర్ట్ కానిస్టేబుల్స్ శ్రీధర్, లైజనింగ్ కానిస్టేబుల్స్ కిరణ్ లు నిందితునికి శిక్ష పడడం లో కోర్టుకు సాక్షాధారాలు అందించడం లో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటం పడటం లో కృషి చేసిన పోలీసు అధికారుల ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ అభినందించారు.

## సుజిత్ రావు జన్మదిన సందర్భంగా అభిమాని రక్తదానం



మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్ 31 (ప్రజా కలం)మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు కల్వకుంట్ల సుజిత్ రావు జన్మదినం సందర్భంగా మంగళవారం నాడు సుజిత్ రావు ముఖ్య అనుచరుడు అమ్ముల పవన్ రక్త దానం చేశారు. ఈ సందర్భంగా తోటి కార్యకర్తలు పవన్ ను అభినందించారు. అనంతరం స్థానిక ఆలయంలో పూజలు చేశారు.

## ఘనంగా టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు జన్మదిన వేడుకలు



మెట్ పల్లి డిసెంబర్31 (ప్రజా కలం ప్రతినిధి ): మెట్ పల్లి పట్టణంలోని అయ్యప్ప దేవాలయం లో సోమవారం రోజు అయ్యప్ప దేవాలయం లో గురు స్వాముల ఆధ్వర్యంలో టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసినారు. ఈ కార్యక్రమం లో గురు స్వాములు మంత్రి అంజయ్య స్వామి,గంగుల వివేక్ స్వామి,దొమ్మటి ప్రవీణ్ స్వామి,ఉజగిరి శ్రీనివాస్,మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, బండారి మారుతీ,బాశెట్టి హరిష్,రాము,సంజీవ్,అవుట్ల లక్ష్మణ్,గణేష్,రుత్త నారాయణ,భూమనందం,మణి, రాకేష్,బోడ లక్ష్మణ్,వెంకట గిరి అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు

## హనుమకొండ బస్టాండ్,కాజీపేట్ రైల్వే స్టేషన్ లో తనిఖీలు చేపట్టిన యాంటీ డ్రగ్స్ టీం



హనుమకొండ డిసెంబర్ 31 ప్రజా కలం ప్రతినిధి నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ వరంగల్ కమిషనరేట్ పోలీసులు మరింత అప్రమత్తమైనారు.వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు యాంటీ డ్రగ్స్ టీం పోలీసులు,డాగ్ స్క్వాడ్,స్థానిక పోలీస్ అధికారుల కల్సి హనుమకొండ బస్టాండ్ తో పాటు,కాజీపేట రైల్వే స్టేషన్ లో ముమ్మర తనిఖీ లు చేపట్టారు.ఈ తనిఖీల్లో పోలీసులు అనుమానిత ప్రయాణికుల బ్యాగులను పోలీసులు తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో ఆర్. ఐ శివకేశవులు, కాజీపేట,హనుమకొండ ఇన్స్ స్పెక్టర్లు సుధాకర్ రెడ్డి,సతీష్ తో పాటు యాంటీ డ్రగ్స్ బృందం అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## జీవంజి దీప్తికి మెగాస్టార్ ఘన సన్మానం.

డిసెంబర్ 31, ప్రజాకలం ప్రతినిధి.( వరంగల్/ పర్వతగిరి)వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడకు చెందిన తెలంగాణ అథ్లెట్ జీవాంజి దీప్తిని మెగాస్టార్ చిరంజీవి సన్మానించారు. హైదరాబాద్లోని పుల్లెల గోపీచంద్ అకాడమీలో జీవాంజి దీప్తికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుల్లెల గోపీచంద్, చాముండేశ్వరీనాథ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవాంజి దీప్తి ప్రతిభకు తగిన గుర్తింపు లభించిందని చిరంజీవి వ్యాఖ్యానించారు. పారాలింపిక్స్ చరిత్రలో పతకం సాధించిన తొలి తెలుగు క్రీడాకారిణిగా తెలంగాణ అథ్లెట్ దీప్తి జీవాంజి చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే.



## పదోన్నతి మరింత బాధ్యత పెంచుతుంది



- పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్


గోదావరిఖని, డిసెంబర్ 31: (ప్రజా కలం ప్రతినిధి)

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో హెడ్ కానిస్టేబుళ్లు గా పనిచేస్తూ ఎఎస్ఐ గా పదోన్నతి పొందిన ముగ్గురు అధికారులకు మంగళవారం రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ అభినందించి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విధులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారు

ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, ఏ ఆర్ ఏసి పి ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, వామన మూర్తి, శ్రీనివాస్, సంపత్, లు సూపరిండెంట్స్ ఇంద్రసేనారెడ్డి, మనోజ్ కుమార్, సంధ్య , రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం, స్వామి లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజలకిచ్చిన హామిలు నేరవెర్చకుండా సంవత్సరకాలంగా మోసం చేస్తుంది

- 5 ఎళ్ల మా పాలనలో రామగుండానికి మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల ఎర్పాటు చేయుంచా
- సిఎం కేసీఆర్ ను నిందించడం తప్ప కాంగ్రెస్ చేసింది ఏమి లేదు - మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని, డిసెంబర్ 31: (ప్రజా కలం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ ప్రజలను వంచించిందని 2023 ఎన్నికల్లో ఇచ్చిన హామిలను నెర్చవెర్చకుండా సంవత్సర కాలంగా ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మ్షెసం చేస్తుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశం ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలైనా మహీళలకు 2500, వృద్దులకు 4 వేల ఫించన్ రైతు భరోసా రైతు బంధు విద్యార్థులు స్కూటీలు తదితర హామిలు 2025వ సంవత్సరంలోనైనా నేరవెర్చాలని డిమాండ్ చేశారు. లేదంటే బి.ఆర్.ఎస్ పార్టీ పక్షానా పోరాడుతామని హెచ్చరించారు. రామగుండం ప్రజలందరి ఆశీర్వాదం తో 2018లో ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత 2 సంవత్సరాల పాటు కారోనా మహమ్మరి ప్రజల జీవితాలను అతలకుతలం చేసిందని గుర్తుచేశారు. ఆ సందర్భంలో ప్రజలందరికీ అండగా నిలిచామన్నారు. అనాడు పేదప్రజలు ఆసుపత్రికి వెళ్లామన్న సౌకర్యాలు లేవు. కాలుష్యానికి నిలయంగా ఉన్న రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి కార్పోరేట్ స్థాయి వైద్యం అందాలన్నా సంకల్పంతో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ను మెప్పించి ఒప్పించి ఈ ప్రాంతానికి సింగరేణి సంస్థ ద్వారా 510 కోట్లతో సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ వైద్యకళాశాలను, నర్సింగ్ కళాశాలను తన 5 ఎళ్ల కాలంలో విజయవంతంగా ఎర్పాటు చేయుంచామని చెప్పారు. మెడికల్ కళాశాల నర్సింగ్ కళాశాల పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. తెలంగాణ రాష్టాన్ని దేశానికే దిక్సూచి చేయాలని కేసీఆర్ 10 ఎళ్ల శ్రమించారన్నారు. దేశంలో ఎక్కుడ లేని రైతు సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసింది బి.ఆర్.ఎస్ పార్టీ తొలి సిఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమ చెస్తాం మార్పు తీసుకువస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంగా ఇచ్చిన హామిలను నెరవెర్చాకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ రాష్ట్రాన్ని 10 ఎళ్ల పాటు అభివృద్ధి సంక్షేమంలో ముందుకు తీసుకువేళ్లినా సిఎం కేసీఆర్. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలం వారిపై నిలపనిందాలు వేస్తు మాటాలు మాట్లాడుతూ కాలం గడిపిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేఖరుల సమావేశం లో కార్పోరేటర్లు బాదె అంజలి, కల్వచర్ల కృష్ణ వేణీ, జనగామ కవిత, సరోజినీ, కుమ్మరి శ్రీనివాస్, గాధం విజయ, నాయకులు అచ్చే వేణు చెలకలపల్లి శ్రీనివాస్ నారాయణదాసు మారుతి సట్టు శ్రీనివాస్, పిల్లి రమెష్, మెతుకు దేవరాజ్, ఇరుగురాళ్ల శ్రావన్, నిట్టూరి రాజు, ముద్దసాని సంధ్యా రెడ్డి, ఆవునూరి వెంకటేష్, బొబ్బిలి సతీశ్, వెంకన్న, కొడి రామకృష్ణ, అల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలా...! అక్రమ సంబంధమా...!

-గోదావరిఖనిలో పట్టపగలే కత్తిపోట్ల కలకలం





పెద్దపల్లి,డిసెంబర్ 30:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి జిల్లా గోదావరిఖని లో మంగళవారం పట్టపగలు చుట్టూ జనం చూస్తుండగానే ప్రభుత్వ కళాశాల మైదానంలో జరిగిన కత్తిపోట్ల ఘటన తీవ్ర కలకలం రేపింది.మరో వైపు మైదానంలో విద్యార్థులు చూస్తూ ఉండగానే ఒక్క సరిగా జరిగిన సంఘటన అందరిని భయభ్రాంతులకు గురి చేసింది.గోదారరిఖని ఒకటవ టౌన్ సీఐ ఇంద్రసేనా రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం గోదావరిఖని మార్కండేయ కాలనీలోని కంప్యూటర్ సెంటర్ లో పని చేస్తున్న నంది శ్రీనివాస్ కు భీమారం కు చెందిన నల్ల శ్రావణ్ కు మద్య కొంత కాలంగా కుటుంబ కలహాలు తలెత్తినట్లు పేర్కోన్నారు.అయితే మంగళవారం భీమారం నుండి గోదావరిఖనికి వచ్చిన నల్ల శ్రావణ్ మొదటగా శ్రీనివాస్ ను మాట్లాడుకుందామని పిలిచి ఒక్క సరిగా తన దగ్గర ఉన్న తల్వార్ తో అందరు చూస్తుండగానే పొడిచి గాయపరిచాడు.దాడి నుండి తప్పించుకునేందుకు కళాశాల గదుల్లోకి పరుగులు తీసిన శ్రీనివాస్ ను వెంబడించిన శ్రావణ్ ను పలువురు విద్యార్థులు అడ్డుకునేందుకు ప్రయత్నించినా శ్రావణ్ వారిని భయభ్రాంతులకు గురి చేసినట్లు పలువురు వెల్లడించారు.గాయపడి తీవ్ర రక్త స్రావంతో శ్రీనివాస్ అక్కడికక్కడే కుప్పకూలి కిందపడిపోయాడు.దీంతో వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కత్తిపోట్లకు గురైన శ్రీనివాస్ ను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.ప్రస్తుతం నిందితుడు నల్ల శ్రావణ్ పరారిలో ఉన్నట్లు సీఐ తెలిపారు.ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకుని పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నట్లు సీఐ ఇంద్ర సేనారెడ్డి తెలిపారు.

## నూతన బాధ్యులకు సన్మానం

మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్ 31 (ప్రజా కలం)మూడో వార్డ్ ఇంచార్జ్ బర్ల రమేష్ వైఎంఎస్ యూత్ సభ్యులు ఇటీవల మున్సిపల్ లేబర్ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా బర్ల లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా తాండ్ర సుమన్, జనరల్ సెక్రెటరీగా లంక శ్రీకాంత్ లు ఎన్నికైన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బర్ల సాయన్న యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణాల జోరు






## అధికారులకు కాసులు కురిపిస్తున్న తరుణం..? కార్పొరేషన్‌కు తూట్లు.. అధికారులకు కోట్లు!?
## అటకెక్కిన నిబంధనలు.. అడ్డగోలుగా అనుమతులు... - విచ్చలవిడిగా పుట్టుకొస్తున్న అక్రమ నిర్మాణాలు..

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ : నగరంలో వేగంగా విస్తరిస్తున్న శివారు గ్రామ పరిధి ఆయా పంచాయతీల కాలపరిమితి ముగిసే క్రమంలో అధికారులు హడావుడిగా అందినకాడికి అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడంలోనే మునిగితేలుతున్న వైనాన్ని స్థానిక ప్రజలు ఆరోపించారు. దొంగలు దొంగలు కలిసి ఊర్లు పంచుకున్నారన్న ఆరోపణలను నిజం చేసే దిశగా సిబ్బంది అక్షర సత్యం చేస్తున్నారు. నిబంధనలు పాటించకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున నిర్మాణాలకు ఊతమిస్తూ టౌన్ ప్లానింగ్ అధికారులు అడ్డదారిలో లక్షలాదిగా అక్రమ సొమ్మును దోసుకుంటున్నారు. గ్రేటర్ శివారులోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాల కేంద్రంగా మార్చారు. గడిచిన గత కొంతకాలంగా వేల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు పుట్టుకొచ్చాయి. ఫలితంగా అక్రమ నిర్మాణం వ్యవహారం పట్ల ఇటీవల కొద్ది రోజులు నిర్మాణాలను తాత్కారికంగా నిలిపివేశారు. కొంతమేర పరిస్థితి చక్కబడడంతో తిరిగి నిర్మాణాలను కొనసాగిస్తున్నారు. అధికారులు, సిబ్బంది అవినీతి, రాజకీయ నాయకుల వెలుగుబడితో ఆలోచనలకు ప్రతిరూపంగా ప్రణాళికాబద్ధంగా నిర్మితమైన అక్రమాలకు మాయని మచ్చను తెచ్చారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి నిర్మాణాల వ్యవహారం పాలక మండలి నుంచి కమిషనర్ వరకు తెలిసి మౌనంగా ఉంటున ఘటనలు లెక్కకు మించి ఉన్నాయి. ప్రభుత్వాధినేతలే అక్రమ నిర్మాణాలకు సహకరిస్తుండటంతో ప్రభుత్వ స్థలాల్లో దౌర్జన్యంగా నిర్మాణాలకు సహకరిస్తున్నారు. అంతేకాకుండా గతంలో అయ్యప్ప సొసైటీలో చేపడుతున నిర్మాణాలు బల్దియా అధికారికి తార్కాణంగా నిలుస్తున్నాయి. స్థలాలు కరువైన నేపథ్యంలో ప్రజావసరాలకు అనుగుణంగా నిర్మాణ విధానాలు రూపొందించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండటంతో అక్రమ నిర్మాణాల పుట్టలు, తెట్టలుగా పెరిగిపోతున్నాయి. చూసీచూడనట్లు అధికారులు జారీ చేశారని, వీటితో బాచుపల్లిలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. మియాపూర్ హైవేపై ఇండస్ట్రీస్ ఏరియాలో ఇండస్ట్రీస్ బిల్డింగ్ నిర్మాణం కోసం 2016 లో పంచాయతీ అనుమతితో పాటు హెచ్ఎండీఏ నుంచి అపర్ణ ఎంటర్ప్రైజస్ పేరుతో అనుమతి తీసుకున్నాడు. సర్వే నెం. 343/పీలో మొత్తం 3426.92 స్క్వేర్ మీటర్ల విస్తీర్ణంలో గల స్థలంలో కేవలం 1682.15 స్క్వేర్ మీటర్ల విస్తీర్ణంలో మాత్రమే బిల్డింగ్ నిర్మాణం కోసం 2016లో అంటే గత ఎని మిది సంవత్సరాల క్రితం పర్మిషన్ తీసుకున్నాడు. ఆ ప్రకారం భారీ షెడ్లు నిర్మా ణం చేసి వ్యాపార కార్యక లాపాలు కొనసాగిస్తున్నారు. నాడు చేసిన షెడ్డను పూర్తి గా తొలగించి ఎలాంటి అనుమతులు తీసుకో కుండా నేడు 3000 స్క్వేర్ మీటర్స్ విస్తీర్ణంలో భారీ షెడ్డు నిర్మాణం చేపడుతున్నాడు. అపర్ణ కన్స్ట్రక్షన్ పేరుతో పాత అనుమతులతో చేపడుతున్న ఈభారీ షెడ్లు నిర్మాణం పూర్తిగా అక్రమ నిర్మాణమే అని తెలుస్తోంది. పాత నిర్మాణం ఉన్న స్థలంలో అంతే ఎత్తులో నిర్మించే నిర్మాణం అయితే రెనోవేషన్ కోసం సంబంధిత మున్సిపల్ డిపార్ట్మెంట్ నుంచి అనుమతి తీసుకోవచ్చు. కానీ ఇక్కడ పరిస్థితి అలా లేదు. గతంలో ఉన్న అనుమతి ప్రకారం కాకుండా పూర్తిగా పాత నిర్మాణాన్ని తొలగించి అప్పటి ఎత్తు కంటే రెండింతలు ఎత్తులో నిర్మాణం చేప ట్టడమే కాక సగం వరకు నిర్మా ణం విస్తీర్ణం పెంచడం చట్ట విరు ద్ధం. ఇక్కడ అపర్ణ ఎంటర్ ప్రైజె స్ లిమిటెడ్ చేస్తున్నది, చేపడుతున్న నిర్మాణం అక్షరాలా అక్రమ నిర్మాణమే ప్రజలు బాహాటంగా ఆరోపించారు.

**నాడు నిలిపిన నిర్మాణాలను తిరిగి కొనసాగింపా...?**

అధికారుల తీరుపై స్థానిక ప్రజలకు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అడ్డగోలుగా నిర్మాణాల అనుమతులకు తెరలేపిన సిబ్బందిపై బాహాటంగా ఆరోపణలు రావడంతో అధికారులు కొంతకాలం పనులు నిలిపివేశారు. గతంలో కొన్ని పత్రికల కథకాలతో పనులు ఆపేసిన.. అధికారులు తిరిగి పనులను కొనసాగించడంపై మౌనం అధికారులకు భారీగా ముడుపులు ముట్టడంతో సంబంధిత అధికారులు నిర్మాణదారులకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు స్థానిక ప్రజలు అనుమానాలు వ్యక్తం చేశారు.

**ఫైర్ సేఫ్టీ లేకుండా నిర్మాణంతో ఆదాయానికి భారీ గండి.....**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బాచుపల్లి గ్రామ సర్వే నెం 343లో చేపడుతున్న భారీ షెడ్డు నిర్మాణం పూర్తిగా ఫైర్ సేఫ్టీ నిబంధనలకు వ్యతిరేకం. స్థానిక మున్సిపల్ అథారిటీ నుంచి చట్టబద్ధంగా అనుమతులు తీసుకోకుండా వ్యవస్థలను మోసం చేస్తూ అపర్ణ కట్టిన భారీ షెడ్డు నిర్మాణం చట్ట విరుద్ధంగా నిర్మించిందే. ఇలాంటి అక్రమ నిర్మాణాల వల్ల ప్రభుత్వ వ్యవస్థలకు ఆదాయం రాకపోవడమే కాకుండా పౌరుల ప్రాణ నష్టానికి కేరాఫ్ అడ్రస్ గా నిలిచే అవ కాశాలు ఉన్నాయని పలువురు వాపోతున్నారు.

**అక్రమ నిర్మాణం వెనుక హెచ్ఎండీఏ ప్లానింగ్ అధికారి హస్తం !?**

నియోజకవర్గ పరిధిలోని బాచుపల్లిలో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా నిర్మించిన షెడ్లు వెనుక ఓ ప్లానింగ్ ఉన్నతాధికారి హస్తం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. దీనిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు, సామాజిక కార్యకర్తలు నిజాంపేట్ మున్సిపల్ అధికారులకు అనేక సార్లు ఫిర్యాదులు చేశారు. అయినప్పటికీ స్థానిక మున్సిపల్ కమిషనర్ కు హెచ్ఎండీఏలో విధులు నిర్వహిస్తున్న సదరు అధికారి ఫోన్ ద్వారా ఒత్తిడి తెస్తూ చర్యలు తీసుకోకుండా చూసినట్లు విశ్వనీయ సమాచారం

**పనులు ఆపేశారా...! ఆపించారా..?**

బాచుపల్లి ఇండస్ట్రీస్ సర్వే నెం.343/పీలో అక్రమ నిర్మాణం చేపడుతున్నారనే ఫిర్యాదుతో అక్కడి వెళ్లి పనులు ఆపించా. పాత అనుమతి పత్రాలు చూయించారు. పరిశీలించి చర్యలు తీసుకుంటా.

–జ్యోస్న దేవి, నిజాంపేట్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ

చర్యలు తీసుకోలేక పోతున్నా

మున్సిపల్ కార్యాలయంలో సర్వే వివరాలు నమోదులో బిజీగా ఉండడం వల్ల అక్ర మ నిర్మాణంపై చర్యలు తీసుకోవడం సాధ్యం కాలేదు. నిర్మాణంను వీలైనంత త్వరలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం....– సాబీర్ అలీ, నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్

### మోడల్ పాఠశాలకు వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా

# కంచెలు ఏర్పాటు చేయాలి

## – ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు




భూదాన్ పోచంపల్లి : డిసెంబర్ 31,( ప్రజా కలం ప్రతినిధి)

దేశంలో విద్యార్థుల సమస్యల కోసంహా పోరాడుతు, విద్యార్థుల పోరాటాల వేగుచుక్కగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భవించిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు అన్నారు.ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా పోచంపల్లి మండలంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో నిర్వహించడం జరిగింది, స్వాతంత్ర ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలు కలిగిన జెండాను ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు ఆవిష్కరించడం జరిగింది, షాహిద్ భగత్సింగ్నివాళులర్పించి, మట్లాడు తూ... 1970 డిసెంబర్ 30 నహా కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రం ప్రాంతంలో 'అధ్యయ నం– పోరాటం' అను నినాదంతో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే లక్ష్యాలతో మొదటగా 11 మంది సభ్యులతో ఏర్పడి 55 సంవత్సరాలుపురస్కరించుకొని ,అప్పటి నుండి ఇప్పటివరకుహా విద్యార్థుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. ఈ పోరాటంలోహా చాలా మంది విద్యార్థి నాయకులని కోల్పోయినప్పటికీ, నిర్బంధాలు ఎదుర్కొంటూ, ప్రభుత్వాలు దాడులు చేస్తున్నప్పటికీ, నాయకుల మీద కేసులు పెడుతున్నప్పటికి , మతోన్మాద దాడులను తిప్పి కొడుతూ,శాస్త్రీయ విద్యావిధానం కోసం అనునిత్యం పోరాడుతూ ఎక్కడ కూడా వెనక్కి తగ్గకుండా నిత్యం విద్యార్థుల పక్షాన ఉంటూ అనేక రూపాల్లో, భవిష్యత్తులో విద్యారంగం కోసం పోరాటం చేస్తామని,మా దేహం ముక్కలైన , ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం, అనే నినాదంతో, ముందుకు పోతుందని తెలిపారు.విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ సమరశీల పోరాటాలను కొనసాగిస్తూ ఈ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందన్నారు, నాటి నుండి నేటివరకు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ ఈ భారత దేశంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ముందుకు సాగుతున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని దేశంలో ఉన్నటువంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయి అన్నారు ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ విద్య రంగాన్ని దెబ్బతీసే కుట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయన్నారు తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడంలోవిఫలమైందన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయినప్పటికీ కూడా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 15% నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడాలని అన్నారు,ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు మంచర్ల మధు, మండల నాయకులు బొడిగె వికాస్,మహేష్, చరణ్,రజిత,పుష్ప, పూజ,నికిత, అఖిల తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలి

## - సిపిఎం మండల కార్యదర్శి కోటా రామచంద్రారెడ్డి




భూధాన్ పోచంపల్లి: డిసెంబర్ 31,( ప్రజా కలం ప్రతినిధి)

రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల ఎంపికను గ్రామ సభల ద్వారా అర్హులైన వారికి ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి అన్నారు మంగళవారం రోజున సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం కామ్రేడ్ ప్రసాదం విష్ణు అధ్యక్షతన నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అర్హులైన ప్రతి వారిని గ్రామసభల ద్వారా ఎంపిక చేసి ఇండ్ల నిర్మాణం చేసి ఇవ్వాలని వారు అన్నారు ఇప్పటికే గ్రామాలలో సర్వే నిర్వహించారని సర్వే ఆధారంగా ప్రతి లబ్ధిదారునికి ఇల్లు నిర్మాణం కోసం ప్రభుత్వం ద్వారా లబ్ధి చేకూరి విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలో అధికారంలోకి రావడం కోసం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అర్హులైన వారి అందరికీ పింఛన్లు ఇస్తామని చెప్పి సంవత్సరం పూర్తి అయిన కూడా నూతనంగా గ్రామాలలో ఎవరికి కూడా పింఛన్లు రాలేదని అన్నారు. తెలంగాణలో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పోచంపల్లి మండల వ్యాప్తంగా ఇప్పటికే అనేక సమస్యలు ఉన్నాయని పోచంపల్లి నుండి బిబినగర్ కి వెళ్లి రహదారిలో జూలూరు రుద్రవెల్లి మధ్యన బ్రిడ్జి పనులు నత్తనడకన నడుస్తున్నాయని అదేవిధంగా శివ రెడ్డి గూడెం దంతూర్ గ్రామాల మధ్యన వంతెన నిర్మాణాలను కూడా అసంపూర్తిగా వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నికల సమయంలో హడావిడిగా పనులు ప్రారంభించి ఎన్నికల అయిపోయిన తర్వాతే పనులను గాలికి వదిలేస్తున్నారని అన్నారు .వెంటనే ప్రభుత్వం స్పందించి బ్రిడ్జి పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, మండల కమిటీ సభ్యులు నెల కంటి జంగయ్య ,కలుకూరి బిక్షపతి, కోట అశోక్ ,తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి దేవాలయ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు తప్పక ఉంటాయి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

132 – జీడిమెట్ల డివిజన్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం వద్ద దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ పెద్దమ్మతల్లి దేవాలయం నూతన కమిటీ సభ్యులు పెద్దమ్మ గుడి దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ఎంపీపీ చినంగి వెంకటేశం ముదిరాజ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పెద్దమ్మ తల్లి చిత్రపటాన్ని అందజేశారు. ఈసందర్భంగా పెద్దమ్మ తల్లి దేవాలయం అభివృద్ధికి సహకరించాలని కోరారు.అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ....గత పదేళ్ల కాలంలో దేవాలయాల అభివృద్ధికి అనేక నిధులు కేటాయించడంతో పాటు కుత్బుల్లాపూర్ లోని పలు దేవాలయాలలో అర్చకులుగా విధులు నిర్వహిస్తున్న పురోహితులకు దేవాలయాల అభివృద్ధికై ధూప, దీప నైవేద్యాల కార్యక్రమం ద్వారా నెల, నెల ఆర్థిక ప్రోత్సాహం అందించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో కూడా పెద్దమ్మ తల్లి దేవాలయ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. ఈకార్యక్రమంలో పెద్దమ్మ గుడి దేవాలయ నూతన కమిటీ సభ్యులు తలారి రాజు, సత్యనారాయణ, ఉప్పరి కృష్ణ, దొంతి మహేష్, కొరివి సత్యనారాయణ సత్యనారాయణ, సందబోయిన వెంకటేష్, పిట్ల శంకర్, కొరివి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్ మరియు క్లేటన్ ప్లే స్కూల్ లో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్ కరెస్పాండెంట్ ఎం సునీత, వైస్ ప్రిన్సిపాల్ లత మరియు సిబ్బంది భాగస్వామ్యంతో వివేకానంద విద్యా మందిర్ పాఠశాల 2025 కాలమాలికను సోమవారం విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ... ఈకార్యక్రమం ఆశాజనక విద్యా సంవత్సరం అన్నారు. ఇందులో భాగంగా ప్రతి విద్యార్థికి కాలమానిక పట్టికను అందజేశారు. పూర్వ పాఠశాల విద్యార్థులు ఇంటర్, డిగ్రీ మరియు జాతీయ పరీక్షలలో ఉత్తమ విద్యార్థులుగా విద్యనభ్యసిస్తున్నారని వారి ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు దినదిన అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకత శక్తిని వెలుగు తీయడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించటానికి మా పాఠశాల ఎప్పుడు తమ వంతు కృషి చేస్తుందన్నారు.






# నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలు తప్పనిసరి





వలిగొండ డిసెంబర్ 31 ప్రజాకలం:నిబంధనలు పాటిస్తూ నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని వలిగొండ ఎస్ఐ యుగేందర్ గౌడ్ సూచించారు.రాజీవ్ గాంధీ చౌరస్తాలోని మంగళవారం రాత్రి వాహనాలను తనిఖీ చేస్తూ వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు.మద్యం సేవించి అల్లర్లకు పాల్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు.కొత్త సంవత్సర వేడుకల నేపథ్యంలో ప్రజలకు ఆయన పలు సూచనలు చేశారు. మద్యం సేవించి ట్రిపుల్ రైడింగ్ చేసి వాహనం నడపరాదన్నారు.గుంపులు గుంపులుగా చేరి నడిరోడ్డుపై కేక్ లు కట్ చేసి అల్లర్లు చేయకూడదన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై 10 వేల జరిమానాతో పాటు వాహనం సీజ్ చేయడం జరుగుతుందన్నారు.ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ తీసి వేసి అధిక శబ్దాలతో హోరెత్తించడం,అతి వేగంతో రోడ్లపై తిరగడం,వాహనాలు నడు పుతూ విన్యాసాలు ప్రదర్శించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామ న్నారు.ఎవరైనా అత్యవసరం అయితే వెంటనే డయల్ 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ముఖ్యంగా యువత డ్రగ్స్ వినియోగానికి పూర్తిగా దూరంగా ఉండి నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకోవలన్నారు.

# మల్లాపూర్ గ్రామంలో అనుమానస్పద వ్యక్తి మృతి

## మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉ స్మానియా ఆస్పత్రికి తరలింపు

## కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్న బాలాపూర్ పోలీసులు

మహేశ్వరం, డిసెంబర్ 31, (ప్రజా కలం)





మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మల్లాపూర్ గ్రామంలో అనుమానస్పద వ్యక్తి మృతి ఇంట్లో భార్యాభర్త ఇతర నివసించేవారు భార్య స్వగ్రామానికి నిన్న ఉదయం వెళ్లడం జరిగింది.రాత్రి వచ్చి నిద్రపోయిన వ్యక్తి ఉదయం లేచి చూసి సరికి మరణించి ఉండడం జరిగింది.పక్కింటి వారు లేచి చూడగా రక్తం మడుగులో చనిపోయి ఉండడం జరిగింది. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా తక్షణమే ఘటన స్థలానికి చేరుకున్న బాలాపూర్ పోలీసులు పక్క నివాసం వారు తెలిపిన సమాచారం మేరకు చింతకింది కాసిం వృత్తి ట్రాక్టర్ డ్రైవర్ వయసు 50 సంవత్సరాలు మల్లాపూర్ గ్రామంలో గత ఐదు సంవత్సరాలుగా కిరాయికుంటూ ట్రాక్టర్ డ్రైవింగ్ చేస్తూ జీవనాన్ని కొనసాగించేవాడని స్థానికులు తెలపడం జరిగింది.విషయం తెలుసుకున్న బాలాపూర్ పోలీసులు అక్కడికి చేరుకొని కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా హాస్పిటల్ తరలించడం జరిగింది.

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు

- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కడ్తాల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్



మహేశ్వరం, డిసెంబర్ 31, (ప్రజా కలం)

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఇండ్లులేని నిరు పేదలకు ఇండ్లు ఇవ్వాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్లు అనే పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురావడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కడ్తాల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్ అన్నారు.ఇందిరమ్మ ఇండ్లలేని నిరుపేదలను సర్వే మొబైల్ యాప్ ద్వారా గుర్తించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కడ్తాల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్ అన్నారు.ఈ సర్వే డిసెంబర్ 31 లాస్ట్ కావడంతో చెల్లంపల్లి గ్రామపంచాయతీ. వంపుగూడ గ్రామంలలో చాలా స్పీడ్ గా ఈరోజు ఉదయం 8 గంటల నుండి చేయడం జరుగుతుందని పోతుగంటి అశోక్ అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సందీప్, గంప వీరయ్య, సిరిగిరి రవి,పోతుగంటి శివ, పోతుగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పివి ఎక్స్‌ప్రెస్‌పై కారు ప్రమాదం

హైదరాబాద్,డిసెంబర్31(సాహసమ్ ):




పివి ఎక్స్‌ప్రెస్ వే పై స్కోడా కారు బీభత్సం సృష్టించింది. ముందు వెళుతున్న కారు ను స్కోడా కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో రెండు కార్లలో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలయ్యాయి. ఎయిర్ బెలూన్స్ ఒపెన్ కావడంతో పెను ప్రమాదం తప్పింది. ఘటనా స్థలానికి వచ్చిన రాజేంద్ర నగర్ పోలీసులు మితిమీరిన వేగమే ప్రమాదానికి కారణమన్నారు. గాయాలైన వారిని ఆస్పత్రికి తరలించారు. రోడ్డు ప్రమాదంతో ఫ్లై ఓవర్ పై ట్రాఫిక్ జామ్ కావడంతో ట్రాఫిక్ క్లియర్ చేశారు . కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు రాజేంద్రనగర్ పోలీసులు.





# కూతురు మనస్వి జన్మదిన వేడుకలలో పాల్గొన్న చౌదరిగూడ మాజీ సర్పంచ్ కటికల రాజ్ కుమార్

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్

మహేశ్వరం, డిసెంబర్ 31,(ప్రజా కలం)

రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల కేంద్రం సుల్తాన్ పల్లి గ్రామ వాస్తవ్యులు శ్రీకాంత్ మానస కూతురు మనస్వి, జన్మదిన వేడుకల్లో చౌదరిగూడ మాజీ సర్పంచ్ కటికల రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్ చిన్నారి మనస్వి ని ఆశీర్వదించారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చాకలి గణేష్, కమ్మదనం వినోద్ గౌడ్, కటికల శ్రీధర్, చందు, శివ వినయ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విమానాశ్రయంలో డ్రైవర్లు, కార్మికుల కోసం మెగా ఐ కేర్ శిబిరం

## మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్స్ సహకారం





మహేశ్వరం, డిసెంబర్ 31, (ప్రజా కలం)

శంషాబాద్ జీఎంఆర్ హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో డ్రైవర్లు, కార్మికుల కోసం మెగా ఐ కేర్ శిబిరం నిర్వహించారు.జీఎంఆర్ హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్, మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్స్ సహకారంతో 2024 డిసెంబర్ 27, 28 తేదీల్లో మెగా ఐ కేర్ క్యాంపు నిర్వహించింది. ఈ ప్రత్యేక చొరవ దృవర్లకు మరియు వివిధ ఏజెన్సీలకు అనుబంధంగా ఉన్న వారితో పాటు స్వతంత్ర ఆపరేటర్లకు, విమానాశ్రయ పర్యావరణ వ్యవస్థలోని కార్మికులకు ప్రత్యేకంగా సేవలందించింది. ఈ శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు, డిస్కౌంట్ కళ్లద్దాలు, కీలక ఆరోగ్య విద్యను అందించారు. భద్రతను ప్రోత్సహించడానికి, సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి కంటి ఆరోగ్యంపై దృష్టి పెట్టడం ద్వారా జీఎంఆర్ హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం తన శ్రామిక శక్తి శ్రేయస్సు పట్ల నిబద్ధతను హైలైట్ చేస్తుందని అన్నారు.

# బహిరంగ ప్రదేశంలో చెత్తను కాల్చడం నిషేధం


- కాలుష్య నియంత్రణ మండలి వారు విడుదల చేసిన పోస్టర్లను విడుదల చేసిన
- నార్సింగి మున్సిపల్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్
- నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి



మహేశ్వరం, డిసెంబర్ 31,(ప్రజా కలం)

తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి వారి విడుదల చేసిన పోస్టర్లను నార్సింగి పురపాలక సంఘం చైర్పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి విడుదల చేశారు. బహిరంగ ప్రదేశంలో చెత్తను కాల్చడం నిషేధమని కాల్చవద్దని కాలుస్తే 5000 జరినామాను విధించడం జరుగుతుందని అన్నారు.తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి విడుదల చేసిన పోస్టర్లను చైర్పర్సన్ నాగపూర్ణ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, టిపిఎస్ మణిహారిక, డి నరేష్, ఏఈ శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ లచ్చిరాం, నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం, డిసెంబర్ 31,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండలం ఆగర్మియా గుడ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు లిక్కి జంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఇరుముడి" కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి వారికి అయ్యప్ప భక్తులు ఘనస్వాగతం పలికి శాలువా మెమోంటో తో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే అయ్యప్పస్వామి పూజ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాని, స్వామివారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యసేవలో కీలక మార్పులు

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శ్రీ సేవలపై ఏపీ ప్రభుత్వం కీలక మార్పులకు సిద్ధం అవుతోంది. ఆరోగ్య శ్రీ బాధ్యతల్ని ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించాలని ప్రభుత్వం భావిస్తోంది. వేల కోట్లు ఖర్చు చేస్తున్నా ఆరోగ్యశ్రీ సేవలపై ప్రజల్లో సంతృప్తి లేని తరుణంలో ప్రభుత్వ నిర్ణయంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శ్రీ సేవలు ఎక్కడ మొదలయ్యాయో తిరిగి అక్కడికే చేరబోతున్నాయి. సరిగ్గా 20ఏళ్ల క్రితం వైఎస్ రాజశేఖర్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువ చేయడంలో కీలక పాత్ర పోషించిన ఆరోగ్యశ్రీ పథకాన్ని రెండు దశాబ్దాలుగా తెలుగు రాష్ట్రాలు అనివార్యంగా కొనసాగిస్తున్నాయి. దేశంలో ప్రజారోగ్య వ్యవస్థలో కీలక మార్పులకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ఆరోగ్య శ్రీ పథకమే నాంది పలికింది. 108 సేవలు, ఆరోగ్యశ్రీలో ప్రైవేట్ ఆస్పత్రుల్లో పేదలకు శస్త్ర చికిత్సలు వైఎస్సార్ అన్ని వర్గాల ప్రజలకు చేరువ చేశాయి.వైఎస్సార్ హయంలో ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రారంభించినపుడు ఆ పథకం నోడల్ ఏజెన్సీగా స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ బాధ్యతలు నిర్వహించేది. ఇన్సూరెన్స్ కంపెనీల నిర్వహణలో సహజంగా ఉండే అవరోధాలు, నిబంధనలు, వ్యాపార ధృక్పథం, లాభాపేక్ష వంటి కారణాలతో తర్వాతి కాలంలో రాష్ట్ర ప్రభుత్వాలే సొంత ఆరోగ్య శ్రీ పథకాన్ని అనివార్యంగా కొనసాగించాల్సి వచ్చింది. ఈ 20ఏళ్లలో ఆరోగ్య శ్రీ పథకాన్ని రద్దు చేస్తామనే సాహసం కూడా ఏ పార్టీ చేయలేకపోయాయి.ఆరోగ్య శ్రీ పథకం పేద ప్రజలకు ఎంత మేలు చేసిందో ప్రైవేట్ ఆస్పత్రులకు కూడా అంతే లబ్ది చేకూర్చిందనే విమర్శలు లేకపోలేదు. వైద్య రంగంలో మౌలిక సదుపాయాల కల్పనను విస్మరించి కేవలం ప్రైవేట్ ఆస్పత్రులకు లబ్ది చేకూర్చడానికే ఈ పథకాన్ని కొనసాగించారనే ఆరోపణలు ఉన్నాయి. పేదరికం,అర్హతల పని లేకుండా ఇబ్బడిముబ్బడిగా తెల్ల రేషన్ కార్డులు పెరిగిపోవడానికి కూడా ఈపథకం కారణమైంది. ఉమ్మడి ఏపీలో విఫలమైన ఇన్సూరెన్స్ కంపెనీలను మళ్లీ ఆరోగ్య శ్రీలో తెరపైకి తీసుకురావడంపై పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.ఆరోగ్య శ్రీ పథకం ఒకప్పుడు ఇన్సూరెన్స్‌లతోనే మొదలైంది. కానీ దానిని విధిలేని పరిస్థితుల్లో వదిలేయాల్సి వచ్చింది. ఇన్సూరెన్స్ కంపెనీలలో కనీసం 50శాతం క్లెయిమ్‌లను రిజెక్ట్ చేయడమే ప్రభుత్వం నేరుగా ఆరోగ్య శ్రీ సేవల్ని నిర్వహించడానికి ప్రధాన కారణం. ఇప్పుడు ఇన్సూరెన్స్ కంపెనీల నిర్వహణలో ఎంత మేరకు క్లెయిమ్‌లను సెటిల్ చేస్తారనే సందేహాలు కూడా లేకపోలేదు.గతంలో ఇన్సూరెన్స్ అమోదం లభించకపోతే అప్పుడు సిఎంఆర్ఎఫ్ నుంచి బిల్లుల్ని చెల్లించాల్సి వచ్చేది. ఓ వైపు ఇన్సూరెన్స్ కంపెనీలకు చెల్లింపులు జరుపుతూ మరోవైపు సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం చేయాల్సి రావడంతో చివరకు ప్రభుత్వమే నేరుగా సొంత ఖర్చులతో ఆరోగ్యశ్రీ సేవల్ని అందించడం ప్రారంభించింది. ఓ విధంగా ఆరోగ్య శ్రీ రూపంలో ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వమే హెల్త్ ఇన్సూరెన్స్ సేవల్ని నేరుగా అందిస్తోంది.ప్రస్తుతం నలుగురు కుటుంబ సభ్యులున్న కుటుంబానికి రెండున్నర లక్షల ఆరోగ్య బీమా కావాలంటే కనీసం రూ.20వేలు ఖర్చు చేయాల్సి వస్తోంది. రాష్ట్రంలో ప్రస్తుతం దాదాపు కోటి 47లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. అంతే సంఖ్యలో ఆరోగ్య శ్రీ కార్డులున్నాయి. జనాభాల్లో 85శాతం మందికి రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య బీమా లభిస్తోంది. కేవలం పన్ను చెల్లింపుదారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే ఈ సదుపాయం దక్కడం లేదు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈహెచ్ఎస్ సేవలు అందుతుండగా ప్రైవేట్ రంగంలోని పన్ను చెల్లింపుదారులకు ఆ రక్షణ కూడా లేదు. ఈ క్రమంలో ఏపీ వైద్య ఆరోగ్య శాఖ ఆరోగ్య శ్రీ సేవల్ని ప్రైవేట్ కంపెనీలకు కట్టబెట్టాలనే ప్రతిపాదన వచ్చింది. దీని వెనుక ఏం జరిగిందో స్పష్టత లేకపోయినా అడుగులు మాత్రం వేగంగా పడ్డాయి.ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఏపీలో 1.43 కోట్ల కుటుంబాలకు చెందిన 4.30 కోట్లమందికి ఉచిత వైద్య సేవలు అందుతున్నాయి. ఎన్టీఆర్ వైద్య సేవలో 3,257 రకాల జబ్బులకు ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. ఏడాదికి ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల మేర హెల్త్ కవరేజ్ లభిస్తోంది.ఆరోగ్య శ్రీ ట్రస్ట్ పద్ధతిలో ప్రస్తుతం ఎన్టీఆర్ వైద్య సేవ కార్యక్రమం నిర్వహిస్తుండగా....ఈ కార్యక్రమాన్ని బీమా విధానంలో తీసుకొచ్చే అంశంపై శనివారం వైద్య శాఖ సమీక్షలో సీఎంతో చర్చించారు. ఆరోగ్య బీమా విధానం వల్ల మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు అందించే అవకాశం ఉ ంటుందని ముఖ్యమంత్రికి వైద్యశాఖ అధికారులు వివరించారు. బీమా క్లెయిమ్‌ల విషయంలో ఏ మేరకు అమోదం లభిస్తుందనే దానిపై స్పష్టత రావాల్సి ఉ ంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని రెండు యూనిట్లుగా విభజించి త్వరలో బీమా విధానాన్ని ప్రారంభించనున్నారు. పబ్లిక్ సెక్టార్, ప్రైవేట్ సెక్టార్లో ఉన్న బీమా కంపెనీల ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఉద్యోగులకు తప్ప ప్రస్తుతం ఎన్టీఆర్ వైద్య సేవ లబ్దిదారులు అందరికీ ఈ సేవలు అందుబాటులో ఉంచాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఇతర రాష్ట్రాల్లో ఉన్న విధానాలను కూడా పరిశీలించి అధికారులు చేసిన ప్రతిపాదనలకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఈ సమీక్షలో వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బీసీ మహిళలకు గుడ్ న్యూస్

విజయవాడ : ఏపీ ప్రభుత్వం మహిళలకు గుడ్ న్యూస్ చెప్పింది. బీసీ మహిళలకు 90 రోజుల టైలరింగ్ శిక్షణతో పాటు ఒక్కొక్కరికి రూ.24,000 విలువ గల కుట్టుమిషన్ ఉచితంగా అందించనుంది. ఇందుకోసం మహిళలకు ఓబీఎంఎస్ సైట్ ద్వారా దరఖాస్తులు స్వీకరించేందుకు సన్నాహం చేస్తుంది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో బీసీలకు అందించిన సంక్షేమ పథకాలను తిరిగి అమలు చేయాలని కూటమి ప్రభుత్వం యోచిస్తుంది. మహిళలకు స్వయం ఉ పాధి అందించేందుకు బీసీ సంక్షేమ శాఖ చర్యలు చేపట్టనుంది. మహిళలకు స్వయం ఉపాధి శిక్షణలో భాగంగా టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చేందుకు వివిధ సంస్థల నుంచి టెండర్లు ఆహ్వానించింది. స్కిల్ డెవలప్మెంట్ లో భాగంగా ఈ ఒప్పందాలు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో సుమారు 80 వేల బీసీ మహిళలకు లబ్ది చేకూరనుంది.మహిళలకు 90 రోజుల టైలరింగ్ లో శిక్షణ ఇచ్చి, రూ.24 వేలు విలువ చేసే కుట్టుమిషన్ ఉచితంగా అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రక్రియపై త్వరలోనే దరఖాస్తులు స్వీకరించనుంది. ఇప్పటికే మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణను అందించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. దీంతో పాటు యువతకు జనరిక్ మందుల షాపుల ఏర్పాటుకు సహకారం అందించనుంది. ప్రభుత్వ నిర్ణయంతో బీసీ వర్గాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి.గ్రామాల్లోని బీసీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

నిరుద్యోగ యువత జనరిక్ మందుల షాపులు ప్రారంభించేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది. ఈ షాపుల ఏర్పాటుకు బీఫార్మసీ, ఎంఫార్మసీ చేసిన నిరుద్యోగ యువతకు రూ.8 లక్షల రుణం అందించాలని బీసీ సంక్షేమ శాఖ నిర్ణయించింది. ఇందులో రూ.4 లక్షలు సబ్సిడీగా ఇవ్వనున్నారు. ముఖ్యమంత్రి ఆమోదం పొందగానే ఈ పథకాలు అమలులోకి రానున్నాయి.

# ఎస్సీ కుల సర్వేపై అభ్యంతరాలు స్వీకరణ

నెల్లూరు : రాష్ట్రంలో ఎస్సీ కుల సర్వేపై అభ్యంతరాలను డిసెంబర్ 31 వరకు స్వీకరించాలని ప్రభుత్వం అన్ని జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి కె. కన్నబాబు జీవోఎంఎస్ నెంబర్ 91 పేరుతో ఉత్తర్వులు జారీ చేశారు. జనవరి 10 తేదీన సర్వే తుది జాబితాను గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రచురిస్తారు.రాష్ట్రంలో షెడ్యూల్ కులాలకు సంబంధించి సోషల్ ఆడిట్ ఆఫ్ క్యాస్ట్ సర్వే జాబితాను ఇప్పటికే గ్రామ, వార్డు సచివాలయాల్లో పబ్లిష్ చేశారు. ఈ యాప్‌లో ఎస్సీలకు సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య తదితర వివరాలను పేర్కొన్నారు. ఈ సర్వేపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా గ్రామ, వార్డు సచివాలయాల్లో డిసెంబర్ 31 లోపు లిఖితపూర్వకంగా తెలపాల్సి ఉంటుంది. జనవరి ఆరో తేదీ వరకు ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. జనవరి 10వ తేదీన అన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో తుది కులాల సర్వే డేటాను ప్రచురిస్తారు.గ్రామ, వార్డు సచివాలయంలో ప్రచురించిన డేటాలో పేరు, ఆధార్ నెంబర్, పుట్టిన తేదీ, వయస్సు, ఉ పకులం, మరుగుదొడ్డి సౌకర్యం, తాగునీటి సౌకర్యం, విద్యార్హత, వృత్తి, వ్యవసాయం ఇతర వివరాలు పొందుపరిచారు. ఈ డేటాపై ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలను గ్రామ రెవెన్యూ అధికారి (వీఆర్వో), పంచాయతీ కార్యదర్శి (పీఎస్) క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను రెవెన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ)కి నివేదిస్తారు. వీటిని ఆర్ఐ పునఃపరిశీలించి తహశీల్దార్ (ఎంఆర్వో)కు పంపిస్తారు. ఆ తరువాత తహశీల్దార్ వీఆర్వో, ఆర్ఐల నివేదికలో వివరాలను పరిశీలించి, తుది ఆమోదం తెలిపి ఆ వివరాలను పోర్టల్‌లో పొందుపరుస్తారు.రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) ఈ మొత్తం ప్రక్రియను పర్యవేక్షిస్తారు. అలాగే సాంకేతిక, ఫంక్షనల్ సపోర్టును అందిస్తారు. కుల సర్వే ఆడిట్ జరుగుతున్న సమయంలో సందర్శన కోసం టాస్క్‌ఫోర్స్‌ను నియమిస్తారు. ఈ ఆడిట్ పురోగతిపై సమీక్ష నిర్వహించి, అవసరమైన సూచనలు చేస్తారు. తుది జాబితాను గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రచురిస్తారు. దీనిపై ట్రైనింగ్, అవగాహన కల్పించేందుకు నియోజకవర్గ ప్రత్యేక అధికారిని జిల్లా కలెక్టర్ నియమిస్తారు. ఆయన సచివాలయాలను ర్యాండమ్‌గా తనిఖీ చేస్తారు.అనంతరం జిల్లా కలెక్టర్లకు ఫీడ్‌బ్యాక్ అందిస్తారు. వివరాల్లో కచ్చితత్వాన్ని పెంపొందించేందుకు సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు (వెరిఫికేషన్ ఆఫీసర్)తో 50 మంది వివరాల్ని ర్యాండమ్‌గా తనిఖీ చేస్తారు. గ్రామ సచివాలయం, వార్డు సచివాలయం డిపార్ట్‌మెంట్ సాఫ్ట్‌వేర్ వినతిపత్రాన్ని ఏర్పాటు చేస్తుంది. డాష్‌బోర్డు, మొబైల్ యాప్, వెబ్ మాడ్యూల్ వంటి అందిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం 2024 సంవత్సరంలో జనవరి, ఫిబ్రవరి నెలల్లో నిర్వహించిన కుల సర్వే డేటా ప్రకారం సోషల్ ఆడిట్ ఆఫ్ క్యాస్ట్ సర్వే జరుగుతోంది. సర్వే నివేదిక వివరాలను పరిశీలించి నిర్ధారణ చేసుకోవాలి. అభ్యంతరాలుంటే లిఖితపూర్వకంగా తెలిపాల్సి ఉంటుంది.

# వైసీపీకి భారీ ఎదురుదెబ్బ

విశాఖపట్టణం : ప్రతి ఐదేళ్లకు ఒక సారి సార్వత్రిక ఎన్నికలు. ఈ ఎన్నికలలో అధికార, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు, ఇండిపెండెట్ అభ్యర్థులు గెలవడం, ఓడటం జరుగుతుంది. అయితే 2024 ఎన్నికలలో మాత్రం తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలు కలసి సీట్లను పంచుకుని అభ్యర్థులను ఎంపిక చేసుకున్నారు. అంతా సమన్వయంతో పనిచేసి నూతన చరిత్రను లిఖించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని జిల్లాలో పూర్తిగా ఓడించారు. వార్ వన్ సైడ్ అన్న రీతిలో జిల్లాలోని ఉన్న పార్లమెంట్ స్థానంతో పాటు 8 అసెంబ్లీ నియోజకవర్గాలను సైతం కూటమి గెలుచుకుని వైసీపీకి కూటమి పార్టీలు గట్టి షాక్ ఇచ్చాయి. రాజకీయంగా శ్రీకాకుళం జిల్లాను అవలోకనం చేసుకుంటే 2024 ఎన్నో మైలురాళ్లు గుర్తుండిపోతాయి.శ్రీకాకుళం జిల్లాలో ప్రధానంగా శ్రీకాకుళం, పాతపట్నం, ఎచ్చెర్ల శాసనసభ నియోజకవర్గాల అభ్యర్థుల ఎంపిక విషయంలో తర్జనభర్జనలు చోటు చేసుకున్నాయి. అధికార వైసీపీ ముందుగానే తమ అభ్యర్థులను ప్రకటించింది. తెలుగుదేశం పార్టీ మాత్రం చివరి వరకూ కొన్ని స్థానాలకి అభ్యర్థులను ప్రకటించకుండా టెన్షన్ పెట్టింది. జనసేన, బిజెపిలతో సీట్లు పంచాయతీ తేలేందుకు సమయం పట్టడంతో 3 పార్టీలలోని ఆశావహులు ఆందోళనకి గురయ్యారు. విడతల వారీగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అభ్యర్థులు ప్రకటించగా మొదటి, రెండవ జాబితాలలో పేర్లు లేని వారు టిక్కెట్ దక్కుతుందో లేదోనని టెన్షన్ కి గురయ్యారు. చివరి వరకూ ఎవరికి వారే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. చంద్రబాబు టిక్కెట్లు ప్రకటించిన తర్వాత కూడా దక్కని వారు నిరసనలకి దిగి వారి పేర్లు ఖరారు చేసుకునేందుకు కూడా యత్నించడం అయోమయానికి గురిచేసింది. ఎవరికి టిక్కెట్ ఖరారవుతుందోనని పార్టీ వర్గాలు, ప్రజలలో కూడా గందరగోళం నెలకొంది. చివరికి కొత్త వారికి అవకాశం ఇస్తూ సీనియర్లను సైతం చంద్రబాబు ప్రక్కన పెట్టిన తీరు ఫలితాలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందన్నం తగా రాజకీయ నాటకాలు సాగాయి. అనూహ్య పరిణామాల మధ్య పలాస నుంచి గౌతు శిరీష, శ్రీకాకుళం నుంచి గొండు శంకర్, పాతపట్నం నుంచి మామిడి గోవిందరావుల పేర్లను తెదేపా అధిష్టానం ఖరారు చేసింది. ఎచ్చెర్ల కోసం అటు కళా ఇటు కలిశెట్టిలు పోటీపడగా సీట్ల పంపకాలలో అదికాస్తా బిజెపీకి కేటాయించడంతో తెలుగుతమ్ముళ్ళు షాక్ కి గురయ్యారు. ఇదే సందర్భంగా ఎచ్చెర్ల శాసనసభ టిక్కెట్ ఆశించిన కలిశెట్టి అప్పలనాయుడును విజయనగరం పార్లమెంట్ స్థానానికి కళా వెంకటరావును చీపురుపల్లి ఎమ్మెల్యే స్థానానికి ఎంపిక చేసి ప్రకటించడం కూడా చర్చణీయాంశమైంది. అలాగే ఎచ్చెర్ల శాసనసభ నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థి ఎన్ ఈశ్వరరావు కి టిక్కెట్ ఇచ్చి బరిలో నిలిపారు. ఈ సీట్ల పంచాయతీ చివరి వరకూ సాగడం రాజకీయ వర్గాలలో తర్జనభర్జనలకి గురిచేసింది.కూటమి పార్టీలైన టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు అంతా ఉన్నత స్థాయి నుంచి దిగువ స్థాయి వరకూ సమన్వయ సమావేశాలు నిర్వహించాయి. అభ్యర్థుల గెలుపుకోసం పనిచేయాలని పార్టీ అధినేతలు అభ్యర్థులకు, నేతలకు దిశా నిర్దేశం చేశారు. అంతా కలసి పనిచేయడంతో కూటమి అభ్యర్థులు అంతా కూడా భారీ మెజార్టీలతో విజయం సాధించారు. శ్రీకాకుళం ఎంపిగా కింజరాపు రామ్మోహన్ నాయుడు హ్యాట్రిక్ విజయం నమోదు చేసుకోగా కింజరాపు అచ్చెన్నాయుడు టెక్కలి నుంచి విజయదుందుభి మోగించి చరిత్ర సృష్టించారు. అలాగే పలాస నుంచి గౌతు శిరీష గెలిచి శివంగి అని నిరూపించుకున్నారు. ఇచ్ఛాపురం నుంచి బెందాళం అశోక్ హ్యాట్రిక్ సాధించి తన సత్తాను మరోసారి చాటుకున్నారు. అలాగే నరసన్నపేట నుంచి బగ్గు రమణమూర్తి రెండవ సారి ఎమ్మెల్యే అయ్యారు. పాతపట్నం, శ్రీకాకుళం, ఎచ్చెర్లల నుంచి తొలిసారి బరిలోకిదిగిన మామిడి గోవిందరావు, గొండు శంకర్, ఎన్.ఈశ్వరరావులు భారీ మెజార్టీలతో గెలిచి రికార్డ్ నెలకొల్పారు. ఆమదాలవలస కోటలో కూన రవికుమార్ మరోసారి పాగా వేసారు. విజయనగరం పార్లమెంట్ స్థానం నుంచి శ్రీకాకుళం జిల్లాకి చెందిన టీడీపీ యువనేత కలిశెట్టి అప్పలనాయుడు భారీ విజయంతో గెలుపొంది చరిత్ర నమోదుచేశారు. ఊహించని విధంగా కూటమి అభ్యర్థులు అంతా భారీ స్థాయిలో మెజార్టీలు సాధించడం ద్వారా సంచలనం సృష్టించారు. శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి హ్యాట్రిక్ సాధించిన కింజరాపు రామ్మోహన్ నాయుడుకి కేంద్ర మంత్రి పదవి దక్కింది. టెక్కలి నుంచి మరోసారి గెలిచిన అచ్చెన్నాయుడుకి రాష్ట్ర మంత్రిగా అవకాశం లభించింది. ఒకే కుటుంబానికి చెందిన బాబాయ్ అబ్బాయ్ లకి అటు కేంద్రంలోను ఇటు రాష్ట్రంలోను మంత్రి పదవులు దక్కడం శుభపరిణామం. ఇక ఇచ్ఛాపురం నుంచి వరుసగా మూడవ సారి గెలిచి రికార్డ్ సృష్టించిన బెందాళం అశోక్ కి శాసనసభ విప్ పదవి దక్కింది. అంతేకాదు కూటమి పార్టీలో అభ్యర్థుల గెలుపుకోసం కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపునిస్తూ నామినేటెడ్ పదవులను కట్టబెట్టారు. కార్పొరేషన్ చైర్మన్లుగా, డైరెక్టర్లుగా పనిచేసే నాయకులకి అవకాశం కల్పించారు.వైసీపీకి 2024లో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ ఆవిర్భవించిన తర్వాత జిల్లాలో ఊహించని ఫలితాలను చవిచూసింది. 2014లో ఏజెన్సీ ప్రాంతాలలో ఆ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. వైసీపీ అప్పట్లో అధికారంలోకి రాకపోయినా ప్రతిపక్ష శాసనసభ్యులుగా పార్టీకి చెందిన నేతలు ఉండేవారు. 2019లో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో 8 స్థానాలలో వైకాపా శాసనసభ్యులు గెలవగా శ్రీకాకుళం పార్లమెంట్ స్థానంతో పాటు రెండు అసెంబ్లీ స్థానాలను టీడీపీ అప్పుడు గెలుచుకుంది. ఈ ఏడాది ఎన్నికలలో మాత్రం వైసీపీ ఒక్కశాసనసభ స్థానంలో కూడా విజయం సాధించలేకపోయింది. ఆ పార్టీ అభ్యర్థులు ఒక్క చోట కూడా విజయం సాధించకపోవడం వారికి గొప్ప షాక్. కూటమి పార్టీ అభ్యర్థుల జోరు ముందు వైకాపా అభ్యర్థులు నిలవలేక ఓటమి చవిచూసారు. ఊహించని ఈ ఫలితాలు వైకాపా శ్రేణులతో పాటు రాజకీయ విశ్లేషకులను సైతంగ్భ్రాంతికి గురిచేశాయి.

# అందుబాటులోకి హై అలెర్ట్ అప్లికేషన్...


అనంతపురం : సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి " హై అలెర్ట్ అప్లికేషన్ ను అనంతపురం జిల్లా ఎస్పీ రూపొందించారు. అనంత జిల్లాలో ఎక్కడైనా చోరీలు, దోపిడీ, హత్య, చైన్ స్నాచింగు, కిడ్నాప్, తదితర ఏదైనా అత్యవసర పరిస్థితులలో అదుపు చేయడం కోసం సమాచారం ఈ యాప్ లో పంపితే చాలు. జిల్లాలోని ఉన్నతాధికారులు, సిబ్బందికి సమాచారం క్షణాల్లో చేరుతుంది. దీనిపై స్పందించి వెంటనే సిబ్బంది, అధికారులు శాంతి భద్రతల సమస్య తలెత్తిన ప్రాంతాలకు వెళ్లి పరిస్థితులను సద్దుమణిదేలా చేస్తారు. పోలీసు స్టేషన్ల పరిధుల పట్టింపు లేకుండా అందరూ ఏకకాలంలో అప్రమత్తమై జరిగిన ఘటనను సద్దుమణిగేలా చేస్తారు. అన్ని విభాగాల వారు ఒకేసారి సంసిద్ధులు అయ్యేలా హై అలర్ట్ అప్లికేషన్ రూపొందించారు. అత్యవసర పరిస్థితులు, కొన్ని కీలక సందర్భాలలో జిల్లా ఎస్పీ ఈ యాప్ లో ఒక క్లిక్ చేస్తే చాలు సిబ్బంది సెల్ ఫోన్లలో సైరన్ మోగుతూ ఆదేశాలు వెళ్తాయి. దీంతో జిల్లా పోలీసు సిబ్బంది ఏకకాలంలో అప్రమత్తమై సులువుగా సమస్యలను, కేసులను ఛేదించే అవకాశముంది. ఈ యాప్ ప్రస్తుత పరిస్థితుల్లో జిల్లాలో చాలా ఉపయోగపడుతోంది.అనంతపురం జిల్లాతో పాటు తాడిపత్రి, గుంతకల్లు, గుత్తి తదితర మున్సిపాలిటీ పట్టణంలోని శివారు ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టు కోసం జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకించి డ్రోన్లను రంగంలోకి దింపారు. బహిరంగంగా మద్యం సేవించి న్యూసెన్స్ క్రియేట్ చేసి వారిని, గంజాయి సివించే వారిని, ఈవ్ టీజర్స్ ను డ్రోన్ల ద్వారా పసిగట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా పోలీసులు కృషి చేస్తున్నారు. పోలీసులు వెళ్లలేని పొదలలోకి, అటవీ ప్రాంతంలోకి డ్రోన్లు వెళ్లడం వల్ల ఆయా ప్రాంతాల్లో అసాంఘిక కార్యక్రమాలకు తావు లేకుండా పూర్తిస్థాయిలో అడ్డుకట్టపడునుంది.17 మంది పిల్లలకు విముక్తి... తల్లిదండ్రులకు అప్పగించి మైనర్లను పనిలో పెట్టుకోవడం చట్ట విరుద్ధమని అలాంటి మైనర్లకు పని చేసే చోటు నుండీ విముక్తి. పోలీసులు, లేబర్, చైల్డ్ ప్రొటెక్షన్ విభాగపు అధికారులు ఆపరేషన్ స్వేచ్ఛ ను ఈ ఏడాది 4 సార్లు నిర్వహించారు. వివిధ పరిశ్రమలు, దుకాణాల లో పని చేస్తున్న 17 మంది మైనర్లకు విముక్తి కల్పించి ఆయా తల్లిదండ్రులకు అప్పగించారు. 2023లో హత్యలు, హత్యాయత్నం, కిడ్నాప్ కేసులు 956 నమోదు కాగా, 2024లో 1051 కేసులు నమోదయ్యాయి. ప్రాపర్టీ క్రైం రికవరీ 51 శాతం కేసుల్లో పూర్తయింది. జిల్లాలో పోక్సో కేసులో ఈ ఏడాది 8 శాతం తగ్గాయి. లోక్ అదాలత్ లలో 10,933 చిన్న కేసులు పరిష్కారం కోసం యత్నించారు. 15 ఔఆఖూ కేసులలో 63 మంది అరెస్ట్ అయ్యారు. గ్యాబింగ్, పేకాట కేసులలో రూ. 1,98,37,629 స్వాధీనం చేసుకున్నారు. డయల్ 100/112 కు వచ్చిన కాల్స్ ద్వారా వేల కేసుల్లో ఘటనా స్థలానికి వెళ్లి చర్యలు తీసుకున్నారు. 10,501 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించారు.

# న్యాయం కోసం వంశధార బాధితులు ఎదురుచూపులు

శ్రీకాకుళం : ఇళ్లు కూల్చినట్లయితే పెద్ద పండుగ చేసుకోలేం. పండుగ అయిన తరువాత స్వచ్ఛందంగా మేము వెళ్లిపోతాం అన్న హృదయవిచారకరమైన మాటలు నిర్వాసితులవి. అయినా అప్పటి ప్రభుత్వం నిర్వాసితులపై కనికరం చూపలేదు. సమస్యలు పరిష్కారం కాకుండానే బలవంతంగా ఇళ్లను కూల్చేశారు. దీంతో నిర్వాసితులు చెట్టుకొకరు... పుట్టకొకరు మాదిరిగా వేర్వేరు ప్రాంతాల్లో నిర్వాసితులకు అందజేసిన పునరావాస కాలనీలకు వెళ్లిపోయారు. కానీ నిర్వాసితుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా పరిష్కారం కాని సమస్యలు అలానే ఉండిపోయాయివంశధార జలాశయం నిర్మాణ మూలంగా ప్రధానంగా హిరమండలం మండలంలో మార్కెట్ వ్యవస్థ పూర్తిగా పతనం అయ్యింది. వ్యాపారస్తులకు వ్యాపారాలు లేక ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితులు నెలకున్నాయి. మండలానికి పంచరత్న గ్రామాలు వేరే ప్రాంతాలకు తరలివెళ్లిపోవటంతో చిరువ్యాపారస్తులతోపాటు వ్యాపారాలు పూర్తిగా పడిపోయాయి. రానున్న రోజుల్లో వంశధార జలాశయం ప్రాంత పరిధిలో పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దినట్లయితే వ్యాపారాలు తిరిగి జీవితాలు బాగుంటాయని వ్యాపారస్తులు ఆశలు పడుతున్నారువంశధార జలాశయంలో సర్వం కోల్పోయిన నిర్వాసితుల సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోపాటు ఐటి, విద్యాశాఖామంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు వినతి పత్రం అందజేశారు. దీనిపై వారు కూడా సానుకూలంగా స్పందించారు. నిర్వాసితులకు తప్పకుండా మేలు జరిగేలా ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయటం జరుగుతుందని చెప్పారు. నిర్వాసితులకు తప్పకుండా మేలు జరుగుతుందని ఆశపడ్డారు. సర్వం అర్పించిన నిర్వాసితుల సమస్యలు చాలా ఉన్నాయి. యువతకు అందాల్సిన యూత్ ప్యాకేజితో పలువురు నిర్వాసితులకు 5 సెంట్ల పునరావాస స్థలం కల్పించాల్సి ఉండగా రెండున్నర సెంట్లు మాత్రమే ఇచ్చారు. నిర్వాసిత గ్రామాల్లో దేవాలయాల నిర్మాణాలు, శ్మశాన వాటికలు, రహదారులు, మురుగు కాలవల నిర్మాణాలు చేపట్టలేదు. గత ప్రభుత్వ హయాంలో పునరావాస కాలనీల్లో అభివృద్ధి జాడ కనిపించలేదు. ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వ హాయాంలో నెరవేరుతుందని ఆశలు ఉన్నాయి.నిర్వాసితులకు చాలా అన్యాయం జరిగింది. యూత్ ప్యాకేజితోపాటు పునరావాస స్థలం కేటాయింపులో కూడా కొంత మంది యువతకు ప్యాకేజి అందజేశారు. 18 సంవత్స రాలు నిండిన యువతకే యూత్ ప్యాకేజి ఇవ్వటం దారుణం. కొంత మంది యువత రెండు, మూడు నెలలు తక్కువగా ఉన్న యువతకు ప్యాకేజి అందచేయలేదు. నిర్వాసిత గ్రామాలు తొలగించిన సమయం వరకు ఉన్న యువతకు ప్యాకేజి అందివ్వలేదు. పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లాం. కానీ సమస్య పరిష్కారం కాలేదు.నిర్వాసితులకు కేటాయించిన పునరావాస కాలనీల్లో పూర్తి మౌలిక సదుపాయాలు లేవు. రహదారులు, డ్రైనేజి వ్యవస్థ సక్రమంగా లేదు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీలు లేవు. దేవాలయాల నిర్మాణాలు జరగలేదు. పునరావాస కాలనీలో పూర్తి మౌలిక అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సదుపాయాలపై సారించాలి. నిర్వాసితులు కోలుకోలేని దెబ్బ తీశారు.ఏళ్లు గడుస్తున్నాయి కానీ సమస్య మాత్రం తీరడం లేదని వాపోతున్నారు నిర్వాసితులు. పరిష్కారం అవుతుందని నాయకులు చుట్టూ తిరిగామని ఈ ప్రభుత్వంలో నాయకులు చుట్టూ తిరుగుతున్నామని అంటున్నారు. ఎన్నికల టైంలో ఇచ్చిన హామీలను చూస్తే సమస్య తీరిపోతుందని అనుకున్నా నేటికీ కార్యరూపం దాల్చలేదని అంటున్నారు. ఎన్నికలైన తర్వాత నేతల వద్దకు వెళ్తే ఇదిగో అదిగో అంటున్నారని చెబుతున్నారు. సమస్యలు మాత్రం తీర్చే నాయకుడే కరువయ్యారంటున్నారు. పూర్తి స్థాయిలో నగదు పరిహారం కూడా అందలేదని నరకయాత్ర అనుభవిస్తున్నామంటున్నారు.

# అరాచక వైసీపీ పాలనకు ప్రజలు చరమగీతం పాడారు

## - గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు వెల్లడి



పిడుగురాళ్ల : పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యరపతినేని మాట్లాడుతూ, ముందుగా ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అరాచకమైన వైసీపీ పాలనకు చరమగీతం పాడి ఎన్డీఏ ప్రభుత్వానికి ఒక చారిత్రాత్మకమైన విజయాన్ని అందించిన సంవత్సరం 2024 అన్నారు. అలువుగాని హామీలతో అధికారంలోకి వచ్చి ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పతనానికి తీసుకెళ్లి రాజధాని లేని రాష్ట్రం గా తయారుచేసి మూడు రాజధానుల పేరుతో డ్రామాలాడీ దేశ చరిత్రలోనే ఏ వ్యక్తి ఇలాంటి పరిపాలన చేసి ఉండరని జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని 20 సంవత్సరాలు వెనక్కి తీసుకువెళ్లారన్నారు. మూడు పార్టీల కలయికతో రాష్ట్ర అభివృద్ధి కావాలని 175 సీట్లు గాను 164 సీట్లు కూటమి ప్రభుత్వానికి ప్రజలు కట్టబెట్టారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకున్న అనుభవంతో కేంద్రం సహకారంతో రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్నారన్నారు. గత ఎన్నికల నాటికి రాష్ట్రంలోని ప్రధాన రహదారులన్నీ గుంతల మయమయ్యాయని నేడు కొన్ని వందల కోట్లు వెచ్చించి గుంతలు లేని రహదారులు తయారయ్యాయని అలాగే మన నియోజకవర్గంలో కూడా 16 కోట్లుతో రహదారులకు మరమ్మతులు చేశామన్నారు. గత రెండు రోజుల క్రితం వై ఎస్ ఆర్ సి పి విద్యుత్ ఛార్జీల మీద నిరసన వ్యక్తం చేయడం చూసామని, అసలు రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టి ఈ నిరసనలు చేసే హక్కు ఈ వైఎస్ఆర్ సీపీ నాయకులకు లేదని ఈ సందర్భంగా యరపతినేని ప్రశ్నించారు. ఈ వైఎస్ఆర్సీపి నాయకులకు ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఇంకా బుద్ధి రాలేదని, సోషల్ మీడియాలో కూడా వికృతమైన చేష్టలతో పలు రకాల పోస్టులు పెడుతున్నారని వాటి నుండి బయటికి రాకపోతే భవిష్యత్తులో దారుణమైన పరిస్థితి ఎదుర్కొనవలసి ఉ ంటుంది అని అన్నారు. అలాగే గురుజాల నియోజవర్గంలో గత ఐదు సంవత్సరాల్లో చేసిన అక్రమాలు ఒక్కొక్కటి బయటపడుతుంటే చాలా ఆశ్చర్యకరంగా ఉన్నాయని వీటన్నిటిపై విజిలెన్స్ ఎంక్వయిరీ జరుగుతుందని త్వరలోనే అన్ని విషయాలు బయటకు వస్తాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## గాయత్రి షుగర్స్ కేన్ డెవలప్ మెంట్ కౌన్సిల్ జోన్ మెంబర్‌గ పీర్ రెడ్డి

నాగిరెడ్డిపేట్ డిసెంబర్31ప్రజాకలం

జిల్లాలోని సదాశివ నగర్ మండలం లో గల గాయత్రి షుగర్స్ కేన్ డెవలప్ మెంట్ కౌన్సిల్ ఫ్యాక్టరీ జోన్ మెంబర్ గా పీర్ రెడ్డి ని ప్రభుత్వం నియమించింది.ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు నాగిరెడ్డిపేట్ మండలం వెంకంపల్లి గ్రామానికి చెందిన పీర్ రెడ్డి ని నియమిస్తూ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఆదేశాలు జారీచేశారు.

## దుబ్బాక నియోజకవర్గ మేరు నూతన కమిటీ ఎన్నిక

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి డిసెంబర్ 31.

దుబ్బాక నియోజకవర్గం మేరు నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సంతోష్, ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్,



గౌతమ్, కార్యదర్శిగా జ్ఞానేశ్వర్, కోశాధికారిగా శ్రీనివాస్, సలహాదారులుగా లింగం, వెంకటేష్, తిరుపతి, చిత్తారి, రమేష్, వినయ్, శ్రీనివాస్, సంతోష్, శరత్, తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ ఉపాధి లేక ఆర్థికంగా వెనుకబడిపోయిన మేరు కులస్తులకు ప్రభుత్వం కుట్టు మిషన్లు ఏర్పాటు చేసి కులవృత్తిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రెసిడెన్షియల్, ప్రభుత్వ పాఠశాల పిల్లలకు యూనిఫార్మ్ కుట్టే టెండర్లు మేర కులస్తులకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. దుబ్బాక నియోజకవర్గంలోని సంఘం బలోపేతానికి కృషి చేస్తానని, నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘం సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## తలకొండపల్లి మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

### తలకొండపల్లి కాంగ్రెస్ యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్

**తలకొండపల్లి, డిసెంబర్ 31, (ప్రజా కలం)**

గత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతూ నూతన ఉత్తేజంతో ఎన్నో జ్ఞాపకాలు, మరెన్నో మధుర స్మృతులు, మిగిల్చి వెళ్తున్న 2024 సంవత్సరం ముగింపు కేవలం మార్పు కాకుండా మీ జీవితంలో కొత్త అధ్యాయానికి ఆరంభమై ఉండాలని తలకొండపల్లి కాంగ్రెస్ యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ అన్నారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన సంవత్సరంలోని కష్టాల నుంచి నేర్చుకున్న పాఠాలు మీ భవిష్యత్తుకు వెలుగుల ప్రేరణ కావాలని కోరుకుంటూ రాబోయే సంవత్సరం నీ జీవితం ప్రేమ, ఆనందంతో నిండి ఉండాలని ప్రార్థిస్తూ ఈ సంవత్సరపు చివరి రోజుకు వీడ్కోలు చెబుతూ రాబోయే కొత్త సంవత్సరంలో మీకు అంత మంచే జరగాలని, కష్టాలెన్నైనా సరే రాని, సవాళ్లేన్నె నా సరే ఎదురవనీ కలిసి నిలుద్దాం, కలబడుదాం, గెలుద్దాం ఈ సంవత్సరం మీకు అప్రతిహతమైన గెలుపునందించే సంవత్సరం కావాలని తెలియజేస్తూ క్యాలెండర్లో మారిపోతున్న తేదీలు, గడిచిపోతున్న సంవత్సరాలు నేర్పించేది ఒక్కటే జీవితంలో ఏదీ శాశ్వతం కాదు కావున అందరితో కలిసి మెలిసి ఎలాంటి కుల మత ధనిక భేదాలు చూపకుండా ఆప్యాయలతో మెలగాలని గతంలో చేసిన తప్పిదాలను మళ్లీ చేయకుండా మీ గుండెల్లో మంచి జ్ఞాపకాలతో 2024 కి వీడ్కోలు చెప్పి ,మరిన్ని విజయాల కోసం 2025 నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టండి అని కోరుకుంటూ మీ ఇల్లు ఆనంద నిలయమై సుఖ సంతోషాలతో నిండి ఉండాలని మనసారా కోరుకుంటూ 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## దేశ ప్రజానీకానికి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు

### - ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

ఆంగ్ల నూతన సంవత్స రాన్ని (జనవరి 1) పురస్కరించుకుని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర దేశ ప్రజలకు, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. లక్ష్య సాధనకు ప్రయత్న లోపం లేకుండా కృషి చేస్తూ, అస్తిత్వం ప్రసాదించిన ఈ జీవితాన్ని ఆనందంగా స్వీకరించడమే అర్థవం తమైన జీవితమని ఎంపీ అన్నారు. యువత తమ అభిరుచులు, ఇష్టాయి ష్టాలు, సామర్థ్యం మేరకు లక్ష్యాలను నిర్ధారించుకుని, ఆశావహ దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలని, అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు.



# మహిళలు చిరు వ్యాపారాలతో ఆర్థికంగా ఎదగాలని డిఆర్డిఓ శ్రీలత

### - మహేశ్వరం ఎంపీడీఓ శైలజ, ఏపిఎం సత్య నారాయణ

**మహేశ్వరం, డిసెంబర్ 31,(ప్రజా కలం)**

మహిళలు చిరు వ్యాపారాలతో ఆర్థికంగా ఎదగాలని డిఆర్డిఓ శ్రీలత పేర్కొన్నారు. మంగళవారం నాడు మహేశ్వరం మండలంలోని మహేశ్వరం, మన్సాన్ పల్లి, అమీర్ పేట్, తూప్రాఖుర్ధ్, గ్రామాలను సందర్శించి సెర్ప్ డిఆర్డిఓ ద్వారా అమలు చేస్తున్న సూక్ష్మ జీవనోపాదుల క్రింద మహిళ సంఘాల సభ్యులు ఏర్పాటు చేసుకున్న ఎంటర్ ప్రైసెస్ షాపులను వివిద రకాలకు సంబంధించిన ఎంటర్ ప్రైసెస్ షాపులను పరిశీలించారు. మహేశ్వరం గ్రామంలో సాయినాథ్ సంఘం సభ్యురాలు అయిన అల్లు ఉషారాణి నడిపిస్తున్న సాత్విక బ్యూటీ పార్లర్ సెంటర్ కు 300000/- బ్యాంక్ లింకేజీ ఆర్థిక సహాయంతో సెంటర్ నడిపిస్తున్న తీరును సభ్యురాలితో అడిగి తెలుసుకోగా నెలకి డెబ్బై వెయ్యిల నుండి లక్ష రూపాయలు ఆదాయంతో సంపాదిస్తున్న అని చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఇంక మంచి నైపుణ్యంతో సెంటర్లను ఏర్పాటు చేసి అవసరం ఉన్న వారికి శిక్షణాలు ఇవ్వాలని సూచించారు. మన్సాన్ పల్లి గ్రామం రేణుకా పొదుపు సంఘం అయిన చింతోజు రజిత 200000/- రూపాయలతో ఫోటో స్టూడియో ఏర్పాటు చేసుకున్నారు. ఏర్పాటు చేసుకున్న తనను పరిశీలించి సంవత్సరానికి ఐదు లక్షల రూపాయలు ఆదాయం వస్తుందని చెప్పడంతో ఆనందం వ్యక్తం చేశారు. రాంచంద్రగూడ గ్రామ సంఘంలోని మాధురి పొదుపు సంఘం సభ్యురాలైన రుక్కలి ఎంటర్ ప్రైసెస్ క్రింద 2 లక్షల రూపాయలు తీసుకొని ఏర్పాటు చేసుకున్న కొట్టును పరిశీలించి ఆమెతో




మాట్లాడగా రోజుకు ఖర్చులు పోగా రెండు వేల రూపాయలు లాభం వస్తుందని చెప్పడంతో సభ్యురాలిని అభినందించారు. మహేశ్వరం మండలంలో మొత్తం ఈ ఆర్థిక సంవత్సరానికి 610 ఎంటర్ ప్రైసెస్ టార్గెట్ ఉండగా 502 పూర్తి చేయడం జరిగిందని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసుకునే వారికి ఎస్‌బిఐ బ్యాంక్ ల ద్వారా స్వయం సిద్ధ స్కీమ్ క్రింద ఒక్కొక్క యూనిట్ కి ఐదు లక్షల వరకు బ్యాంక్ లోనూ తీసుకునే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శైలజ, ఏపిఎం సత్య నారాయణ, ఏపిఓ పరిమళ, సీసీలు సురేశ్, కుమార్, యాదయ్య, రాజబాబు, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల ప్రాణాలు పోతున్న పాలకులకు పట్టదా...?

### - ఇంకా ఎన్ని ప్రాణాలు పోయిన తర్వాత అండర్ పాస్ నిర్మాణం చేపడతారు..?
### - ఇప్పటికైనా ప్రభుత్వము వెంటనే స్పందించి అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలి
### - సిపిఎం జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్ డిమాండ్

భువనగిరి, డిసెంబర్ 31, (ప్రజా కలం)

అనేకమంది ప్రయాణికులు తమ కుటుంబాలకు బాధ్యత వహించే వాళ్ళు హైవే రోడ్డు దాటుతూ ప్రాణాలు పోగొట్టుకుంటే ఈ పాలకులకు పట్టదా..? ఇంకా ఎన్ని ప్రాణాలు పోయిన తర్వాత అండర్ పాస్ నిర్మాణం చేపడతారని సిపిఎం జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు. ఇప్పటికైనా అండర్ పాస్ నిర్మాణాన్ని చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వ ఐటిఐ ముందు రెండవ రోజు నిరసన దీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ దీక్షలకు ముఖ్యఅతిథిగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ రామకృష్ణాపురం , పెంచికల్ పహాడ్ గ్రామాలతో పాటు నాలుగు మండలాలకు చెందిన 40 గ్రామాలకు పైగా ప్రజలు జాతీయ రహదారిని దాటి రాకపోకలు కొనసాగించడానికి అండర్ పాస్ నిర్మాణం చేయకపోవడంతో తమ ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని రాకపోకలు కొనసాగిస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఒక రోడ్డు నిర్మాణం జరుగుతున్నప్పుడు ఆ రోడ్డు దాటి ఇతర గ్రామాలకు ప్రజలు ఏ విధంగా పోయి వస్తారో అనే ఇంగిత జ్ఞానం కనీసం నాటి నేటి పాలకులకు లేదా అని అన్నారు. ఆయా గ్రామాల ప్రజలు తమ బతుకు తెరువు కోసం , విద్య కోసం, వైద్యం కోసం, ఉపాధి కోసం భువనగిరి పట్టణానికి ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా తప్పదని మరి ఇలాంటి పరిస్థితులలో సరైన రోడ్డు మార్గం లేకపోతే ఎట్లా వల్లా బతుకులు గడుస్తాయని ప్రశ్నించారు. ఈ రోడ్డు మార్గంలో అండర్ పాస్ నిర్మాణానికి పెద్ద ఖర్చు కూడా కాదని అండర్ పాస్ నిర్మాణానికి అనేక అవకాశాలు ఉన్నాయని వారు సూచించారు. ఇప్పటికైనా హైవే అథారిటీ అధికారులు, జిల్లా కలెక్టర్, స్థానిక పార్లమెంట్ సభ్యులు వెంటనే ఆ ప్రాంతాన్ని సందర్శించి అండర్ పాస్ నిర్మాణం కోసం తగిన బాధ్యత తీసుకోవాలని లేకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల ప్రజలను సమీకరించి అండర్ పాస్ నిర్మాణం జరిగే వరకూ ఆయా గ్రామాల ప్రజల ప్రక్షాళన తమ పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ పాల్గొని మాట్లాడుతూ భువనగిరి పట్టణం హనుమాన్ వాడకు సంబంధించిన అనేక మంది వృత్తిదారులు, రాయి కొట్టుకొని కార్మికులు, పొలాల దగ్గరికి వెళ్లే రైతాంగం ఈ హైవే రోడ్డు దాటుతూ చాలామంది ప్రమాదల గురయ్యారని, ప్రాణాలు కూడా పోగొట్టుకున్నారని ఆవేదన వెలిబుచ్చారు. అనేకమంది ఆయా గ్రామాల సంబంధించిన ప్రజలు రోడ్డు దాటుతూ యాక్సిడెంట్స్ లో 25 మందికి పైగా ప్రాణాలు పోగొట్టుకున్నారని , 80 మందికి పైగా కాళ్లు, చేతులు విరిగి శత గాత్రులుగా మారారి వారి కుటుంబాలు కూడా నేటికీ అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా అన్ని వర్గాల ప్రజలు రాజకీయ పార్టీలకు సంబంధించిన పెద్దలు ఐక్యంగా అండర్ పాస్ నిర్మాణం చేపట్టే వరకు పోరాటాన్ని కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బీఎస్పీ రాష్ట్ర మాజీ కార్యదర్శి బట్టు రామచంద్రయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కొలుపుల వివేకానంద, మున్సిపల్ మాచి చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు జడల యశీల్ గౌడ్, మండల అధ్యక్షులు జనగాం పాండు, మాజీ ఎంపిటిసి అబ్బగాని వెంకటేష్, యువజన సంఘం జిల్లా నాయకులు ర్యాకల శ్రీను, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్లాపురం వెంకటేష్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి వడ్డబోయిన వెంకటేష్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు పాక జహంగీర్, సిపిఎం మండల నాయకులు పెంచికల్ పహాడ్ గ్రామ మాజీ సర్పంచ్ సిలివేరి ఎల్లయ్య, రైతు సమన్వయ మండల మాజీ కన్వీనర్ కంచి మల్లయ్య పాల్గొని మాట్లాడగా ఇంకా ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు మందడి సిద్ధారెడ్డి, బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు సిలువేరు మధు, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండ అశోక్, మండల కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, పాండాల మైసయ్య, మోటె ఎల్లయ్య, సిపిఎం శాఖ కార్యదర్శులు సుబ్బురు పోషయ్య, కూకుట్ల కృష్ణ, బోడ ఆంజనేయులు, ఏదునూరి వెంకటేష్, మచ్చ భాస్కర్, బోనగిరి సోమయ్య, బోనగిరి చంద్రమౌళి, పిట్టల కృష్ణయ్య, రాములు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీని, కన్వీనర్ సిలివేరి ఎల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఫలించిన కొండా దంపతుల కృషి

వరంగల్ : మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండా మురళీధర్ రావు ప్రత్యేక చొరవతో వరంగల్ జిల్లా స్టేషన్ రోడ్ లోని కృష్ణ కాలనీలో వున్న ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ, హై స్కూల్ లకు త్వరలో నూతన బిల్డింగ్ కాంప్లెక్స్ రూపుదిద్దుకోనుంది. గత ఆగస్టు నెలలో ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ, హై స్కూల్ ను తనిఖీ చేసిన మురళీధర్ రావు 70 ఏళ్ళకు పైగా సేవలందిస్తూ వస్తున్న ఆ విద్యాలయాలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించారు. గోడలు, తరగతి గదులు మన్నికను కోల్పోయి, పెచ్చులూడి, వర్షపు నీటి నిల్వతో దుస్థితికి చేరుకున్న తీరును, విద్యార్థుల పడుతున్న బాధలను స్వయంగా తెలుసుకుని, పాత బిల్డింగ్ స్థానంలో నూతన బిల్డింగ్ నిర్మాణం చేపట్టి, విద్యార్థులను కష్టాలను తొలగిస్తామని హామీ ఇచ్చారు. ఈ దిశగా అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖమంత్రి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ స్వయంగా దృష్టి సారించి, కార్యాచరణను ప్రారంభిం చారు. ఇందుకు అవసరమైన నిధులను సిఎస్ఆర్ (కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటి) ద్వారా సమీకరించి, త్వరలో నూతన బిల్డింగ్ నిర్మాణ పనులను ప్రారంభించేందుకుగాను కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశారు. జూనియర్ కాలేజీ నిర్మాణానికి రూ. 4.5 కోట్లు, హై స్కూల్ నిర్మాణానికి రూ. 1.48 కోట్లతో మొత్తం రూ. 5.98 కోట్లతో వీటి కోసం నూతన భవన నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ మేరకు తెలంగాణ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ అంచనా ప్రణాళికలను సిద్ధం చేసింది. సిఎస్ఆర్ నిధులను సమీకరించిన వెంటనే నూతన బిల్డింగ్ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. కొత్త బిల్డింగ్ నిర్మాణంతో తమ సమస్యలు తీరనుండటంతో ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ, హై స్కూల్ విద్యార్థుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.



# యాసంగి పంటల సాగుకోసం

## పోచారం ప్రాజెక్టు నుండి నీటి విడుదల వాయిదా

నాగిరెడ్డిపేట్ డిసెంబర్31ప్రజాకలం

నాగిరెడ్డిపేట్ మండలంలో యాసంగి పంటల సాగుకోసం పోచారం ప్రాజెక్టు నుండి నీటిని విడుదల వాయిదా వేసినట్టు డీఈఈ వెంకటేశ్వర్లు తెలిపారు. యాసంగి సాగు నిమిత్తం పోచారం ప్రాజెక్టు నుండి జనవరి 1న నీటిని విడుదల చేయాల్సి ఉండగా అనివార్య కారణాలు వల్ల వాయిదా వేసినట్టు ఆయన తెలిపారు. ఈ నీటి విడుదల జనవరి 3 లేదా 4 నాడు విడుదల చేస్తామని తెలిపారు.




# పౌర హక్కుల దినోత్సవం పై అవగాహన.

నాగిరెడ్డిపేట్ డిసెంబర్31 ప్రజాకలం

నాగిరెడ్డిపేట్ మండలం గోలిలింగాల గ్రామంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కామారెడ్డి వారి సహకారం తో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామస్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల రెవెన్యూ ఇన్సపెక్టర్ మహమ్మద్ ఆధ్వర్యంలో గ్రామంలో న ఎస్సీ కాలనీలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలను కులం పేరుతో దూషించవద్దని అది చట్టరీత్య నేరమని పేర్కొన్నారు.దళిత స్త్రీల గౌరవానికి భంగం వాటించారదని,వారిని అంటరానివారిగా చూడరాదని వివరించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ గౌడ్,రాములు,సిద్దయ్య. సాయులు, భూమేష్,బాలు, అబ్రహం,దావీదు,రమేష్,స్వప్న

# అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో పాల్గొన్న కార్పొరేటర్

కూకట్ పల్లి, డిసెంబర్ 31, ప్రజా కలం ప్రతినిధి:

శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని సప్తగిరి కాలనీ అయ్యప్ప స్వామి దేవాలయంలో వద్దేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజా కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు. అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 30, 31 వ తేదీలలో నిర్వహించే అయ్యప్ప స్వామి మహా పాడిపూజా కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సరా శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతన సంవత్సరంలో ప్రజలు అయ్యప్ప స్వామి అనుగ్రహంతో సుఖశాంతులతో, సంతోషంగా ఉండాలని కోరుకున్నారు.



# ఉద్యోగాలంటూ ఫోన్లు చేసే వారికి హెచ్చరిస్తున్నాం..

## ఏమైనా సందేహాలుంటే వైద్య ఆరోగ్యా శాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలి -డీఎంహెచ్ వో రాజశ్రీ

నిజామాబాద్,( ప్రజా కలం ప్రతినిధి)డిసెంబర్ 31:

జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగాలంటూ ఫోన్లు చేస్తూ 25,000/- ఇస్తే జాబ్ గ్యారంటీది అని అభ్యర్థులను, ప్రజలను మోసం చేస్తున్న అక్రమార్కులను హెచ్చరిస్తున్నట్లు నిజామాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని రాజశ్రీ మంగళవారం తెలిపారు.స్టాఫ్ నర్స్ ఉద్యోగాలకోసం మెంట్ జాబితా సిద్ధం చేసామని రూ 1. 40 లక్షలు ఇస్తే ఉద్యోగం గ్యారంటీ అంటూ అనర్హులకు కొందరు ఫోన్స్ చేస్తున్నారు అని, అడ్వాన్సుగా 25 వేలు ఇచ్చే చేస్తే మాట ఉద్యోగం ఇస్తానని లేకుంటే జాబులో పేరు ఉండదని సోమవారం పలువురు అభ్యర్థులకు ఫోన్లు వచ్చినట్లు పత్రికల ద్వారా తెలిసిందన్నారు. ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలియజేశారు. ఎటువంటి నియామకాలైన నియమ నిబంధనలు, మెరిట్, రోస్టర్ ప్రాతిపాదికన ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లాస్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన ఉన్నటువంటి నియామక కమిటీ (డిస్క్ ) ద్వారా అర్హులైన వారిని నియమించడం జరుగుతుందన్నారు. కావున జిల్లా ప్రజలు ముఖ్యంగా దరాఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఇటువంటి పుకార్లను నమ్మకుండా పోలీసులను ఆశ్రయించాలన్నారు. పత్రికల్లోని వచ్చిన ఫోన్ నెంబర్ 9038108948 లకు అండవాన్ కాల్ రాడార్జింగ్ మరియు కాత్ను విశ్లేషించి అవి ఎవరి వద్ద నుండి ఫోన్ కాల్స్ వచ్చాయో ఆ నంబర్ గురించి తెలుసుకోవడానికి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. అందరూ అప్రమత్తంగా ఉండి ఉద్యోగాలకోసం ఎవరూ మోసపోవద్దన్నారు. ఏమైనా సందేహాలుంటే వైద్య ఆరోగ్యా శాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.



# వేల్పూర్ వాసి బొంబోతుల అరవింద్ గౌడ్ కు డాక్టరేట్



వేల్పూర్,(ప్రజా కలం ప్రతినిధి)డిసెంబర్ 31:

హర్షం వ్యక్తం చేసిన రామన్నపేట చరిత్ర గ్రంథ రచయిత కంకణాల రాజేశ్వర్ వేల్పూర్ మండల కేంద్రానికి చెందిన బొంబోతుల అరవింద్ గౌడ్ కు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి సిద్ధాంత గ్రంథానికి డాక్టరేట్ రావడం హర్షించదగిన విషయమని ప్రముఖ కవి,అఖిల భారత రచయితల సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామన్నపేట చరిత్ర గ్రంథ రచయిత కంకణాల రాజేశ్వర్ మంగళవారం మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా కంకణాల రాజేశ్వర్ మీడియాతో మాట్లాడుతూ... అరవింద్ గౌడ్ వృత్తిరీత్యా జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియాలో సైంటిస్ట్(శాస్త్రవేత్త)గా 7 సంవత్సరాలుగా భారత ప్రభుత్వానికి సేవలు అందిస్తున్నారని కంకణాల అన్నారు. హైదరాబాద్ లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో "పెట్రోలోజీ,జియో కెమిస్ట్రీ అండ్ అసోసియేటెడ్ మినరలైజేషన్ ఇన్ గ్రానిటాయిడ్స్ ఆఫ్ పీజీసీ ఇన్ అండ్ అరౌండ్ మాల్ ఏరియా ఆఫ్ ఇస్టర్న్ దర్వారు కటింగ్ సౌత్ ఇండియా" అనే అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించారని ఈ గ్రంథానికి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ పట్టా ప్రకటించింది. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ సైన్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.ప్రభాకర్, జియాలజీ విభాగానికి చెందిన శాఖాధిపతి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇంచార్జ్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి పర్యవేక్షకుడిగా వ్యవహరించారు. అనంతరం ప్రొఫెసర్ కే.శ్రీను బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ మరియు ప్రొఫెసర్ల బృందం, సహధ్యాయులు, తదితరులు అరవింద్ గౌడ్ ను అభినందించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నుండి డాక్టరేట్ పొందిన అరవింద్ గౌడ్ మాట్లాడుతూ నేను డాక్టరేట్ సాధించడం సైంటిస్ట్ గా రాణించడం ఇంతటి ఉన్నత స్థితిలో ఉండడానికి ప్రధాన కారణం అన్నయ్య రవీందర్ గౌడ్ మరియు కుటుంబ సభ్యుల సంపూర్ణ ప్రోత్సాహం సహాయ సహకారాలతోనే సైంటిస్ట్ హోదాలోనే కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో గల భారత ప్రభుత్వంలో సైంటిస్ట్ గా సేవలందించడం గర్వంగా ఉందని అన్నారు.

# ఇళ్ల సర్వేను పరిశీలించిన కలెక్టర్



నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి)డిసెంబర్31:

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ది చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్ యాప్ సర్వేను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం పరిశీలించారు. మోపాల్ మండల కేంద్రంతో పాటు కులాస్ పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలన సందర్భంగా దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలిం చారు. కలెక్టర్ స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సొంత స్థలం కలిగి ఉన్నారా, ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి యజమాని ఎవరు, పాత పెంకుటింట్లో ఉంటున్నారా లేక పక్కా గృహమా, నివేశన స్థలానికి సంబంధించి ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా? తదితర అంశాలను పరిశీలిస్తూ మొబైల్ యాప్ లో వివరాలు నమోదు చేయించారు. ఇప్పటివరకు ఎంత మంది దరఖాస్తుదారుల వివరాలను సర్వే యాప్‌లో అప్లోడ్ చేశారు, ఇంకా ఎన్ని మిగిలి ఉన్నాయని వివరాలు ఆరా తీశారు. దరఖాస్తుదారుల వృత్తికి సంబంధించి యాప్ లో కొత్తగా చేర్చిన అప్షన్లు వస్తున్నాయా? సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు దృష్టికి వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. పురాతన, శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే, అలాంటి వారి వివరాలను కూడా సర్వే యాప్ లో పొందుపర్చాలని అన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా లబ్ది చేకూరేందుకు వీలుగా జాగ్రత్తగా వివరాలు నమోదు చేయాలని, సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట మోపాల్ తహశీల్దార్ రామేశ్వర్, ఎంపీడీఓ మోహన్, ఎంపీఓ కిరణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి హన్మాన్ రాజ్ తదితరులు ఉన్నారు.

# నిధులు కావాలని మంత్రిని కలిసిన నియోజకవర్గ నాయకులు..



నిజామాబాద్,( ప్రజా కలం ప్రతినిధి)డిసెంబర్ 31:

తెలంగాణ రాష్ట్ర పంచాయత్ రాజ్,గ్రామీణ అభివృద్ధి మరియు స్త్రీ–శిశు శాంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి మంగళవారం కలిసినారు. నియోజకవర్గ నికి సంబంధించిన పలు కొత్త రోడ్లను, బీటి రెన్యువల్ కి నిధులు కావాలని కోరినారు. మండలం నుండి మంథని నుండి రాంపూర్ వరకు 4.7 కిలోమీటర్ల రోడ్డు ను 4.40 లక్షల (నాలుగు కోట్ల నలబై లక్షలు) తో,మాక్లూర్ మండలానికి సంబంధించిన రోడ్డు మెట్టు గొట్టిముకల మీదుగా ఆంధ్రనాగర్,లక్నపూర్,ఇంద్రనగర్ వరకు 3.85 కిలోమీటర్ రోడ్డును 203 లక్షల (రెండు కోట్ల మూడు లక్షల) తో, నందిపేట్ మండలానికి సంబంధించిన రోడ్డు నందిపేట్ రోడు నుండి ఎల్లమ్మ దేవాలయం వరకు 2.00 కిలోమీటర్ లకు 200 లక్షలు( రెండు కోట్ల )రూపాయలు సంక్షన్ చేయాలని కోరడం జరిగింది. నియోజకవర్గ నికి సంబంధించిన ఆయా గ్రామలకి సంబంధించిన 21బిటి రోడ్లను 1987 లక్షల( సుమారు పందొమ్మిది కోట్ల ఎనబై ఏడూ లక్షల )లతో రినివాల్స్ చేయాలని మంత్రి నీ కొరడం జారిగింది.నిధులను మంజూరు చేసి నందుకు మంత్రి కీ ధన్యవాదములు తెలిపినారు.

# తెలంగాణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## కిసాన్ కేత్ మండల అధ్యక్షులు మోర్తాడ్

## వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కమ్మర్పల్లి PACS డైరెక్టర్ మోర్తాడ్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)డిసెంబర్ 31:

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, నిజామాబాద్ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు బూత్ పురం మహి పాల్ రెడ్డి మంగళవారం తెలిపారు. 2024 సంవత్సరం నా రాజకీయ జీవితంలో కీలకమైనది, మరవలేది. ఈ ఏడాది అది నాయకులు, తోటి రాజకీయ మిత్రులు, స్నేహితులు, మీడియా ప్రోత్సహం నాకు జీవితాంతం గుర్తుంటుంది. గత ఏడాది లో ఎన్నో విజయాలు, ఎన్నో అనుభవాలు సాదించాను. 2024 నా జీవితంలో చాలా ముఖ్యమైన సంవత్సరం. ఒక రాజకీయ నాయకుడిగా అడుగుపెట్టినా ఒక కాంగ్రెస్ కార్యకర్త గా గొప్ప అడుగు వేసినా ఇది నా జీవితంలో అత్యంత గొప్ప సంఘటన.నాకు అన్ని విధాలుగా సహకారాన్ని అందించిన పెద్దలకు, నాకు రాజకీయ తోడ్పాటు అందించిన రాష్ట్ర నాయకుల సహకారాన్ని ఎన్నటికి మరువలేను. వచ్చే కొత్త సంవత్సరం తెలంగాణ ప్రజలకు అంత మంచి జరగాలని కోరుకుంటున్నాను అన్నారు. ప్రజలకు వచ్చే కొత్త సంవత్సరంలో విజయాలు సాధించాలని, అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుణ్ణి మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.




# కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన శేరి సతీష్ రెడ్డి

కూకట్ పల్లి, డిసెంబర్ 31, ప్రజా కలం ప్రతినిధి:

కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలకు కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రభుత్వ ఉద్యోగులకు, అధికారులకు, కార్మికులకు, కర్షకులకు, వ్యాపారస్తులకు, స్వచ్ఛంద సంస్థ నాయకులకు, విద్యార్థులకు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ 2025 సంవత్సరంలో ప్రజలందరూ ఆర్థికంగా ఎదిగి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు. కొత్త సంవత్సరంలో ప్రజలకు సుఖసంతోషాలు, అదృష్టం కలగాలని ఆకాంక్షించారు.



# బాల్కొండ డిగ్రీ కళాశాలకు ఫర్నీచర్ విరాళం

బాల్కొండ, (ప్రజా కలం ప్రతినిధి)డిసెంబర్ 31:

నూతనంగా ఏర్పడిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాల్కొండలో ఫర్నిచర్ విరాళంగా అందజేసిన దాతలను, ట్రస్టు సభ్యులను ప్రిన్సిపాల్, అధ్యాపకుల ఆద్వర్యంలో మంగళవారం సన్మానించారు. కాగా బీరువా, వైట్ మార్కర్ బోర్డులను సమకూర్చిన మనోహర్ ట్రస్ట్, మనోహర్, అనంత కుమార్‌లను, రోటరీ క్లబ్ పుష్పాకర్‌కి, బాల్కొండ గ్రామ అభివృద్ధి కమిటీ నుండి 12 కుర్చీలు, ఆరు వైట్ మార్కర్ బోర్డులు అందించిన చైర్మన్ రమేష్‌కి దయానంద్ ట్రస్ట్ నుండి తమ వంతు సహకారాలు ముందు రోజుల్లో అందిస్తామని తెలిపిన గణేష్‌లను సత్కరించారు. కార్యక్రమానికి అధ్యక్షులుగా వ్యవహరించిన ప్రిన్సిపల్ డాక్టర్ వేణు ప్రసాద్ మాట్లాడుతూ కళాశాలకు ఫర్నిచర్ అందించిన దాతలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఇన్చార్జి ప్రిన్సిపల్ రాజ్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యాలయాలకు అందించడం చాలా గొప్పవని పేర్కొన్నారు, శ్యామ్ కుమార్ ఫర్నిచర్ సమకూర్చిన దాతలను సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# యాసంగి పంటల సాగుకోసం

## పోచారం ప్రాజెక్టు నుండి నీటి విడుదల వాయిదా

నాగిరెడ్డిపేట్ డిసెంబర్31ప్రజాకలం

నాగిరెడ్డిపేట్ మండలంలో యాసంగి పంటల సాగుకోసం పోచారం ప్రాజెక్టు నుండి నీటిని విడుదల వాయిదా వేసినట్టు డీఈఈ వెంకటేశ్వర్లు తెలిపారు. యాసంగి సాగు నిమిత్తం పోచారం ప్రాజెక్టు నుండి జనవరి 1న నీటిని విడుదల చేయాల్సి ఉండగా అనివార్య కారణాలు వల్ల వాయిదా వేసినట్టు ఆయన తెలిపారు. ఈ నీటి విడుదల జనవరి 3 లేదా 4 నాడు విడుదల చేస్తామని తెలిపారు.





# ఇందిరమ్మ ఇళ్ల సర్వే సకాలంలో పూర్తి చేస్తాం-ఎంపీడీవో

నాగిరెడ్డిపేట్ డిసెంబర్31ప్రజాకలం

నాగిరెడ్డిపేట్ మండలం లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను సకాలంలో పూర్తి చేస్తామని ఎంపీడీవో ప్రభాకర్ చారి తెలిపారు.ఆయన మంగళవారం మండలం లోని తాండూర్ గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించారు. ఈ గ్రామంలో ఐదు వందలకు పైగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేయాల్సి ఉండగా ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో పూర్తి చేయుటకు గాను ఆదనపు సిబ్బందిని సర్వే కోసం నియమించామని తెలిపారు. మండలం లోని కొందరు సెక్రెటరీలను.జూనియర్ అసిస్టెంట్లను ఏర్పాటు చేసి మండలం లో వంద శాతం సర్వే పూర్తి చేయుటకు ప్రయత్నిస్తున్నామని ఆయన తెలిపారు. మండలం లో 7764 ఇళ్లను సర్వే చేయాల్సి ఉండగా ఆరు వేలకు పైగా పూర్తి అయినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కిష్టయ్య పంచాయతి కార్యదర్శులు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవి కోసం
# బీజేపీ నేతల కుస్తీ
### - బరిలో నిలిచిన భానుక నర్మద,మల్లిఖార్జున్



కంటోన్మెంట్ నియోజికవర్గంలో రాజకీయలు వేడెక్కాయి. నామినేటెడ్ పోస్టు కోసం నేతలు కుస్తీ పట్టారు. తాజాగా బీజేపీ పార్టీకి చెందిన నేత బోర్డుకు నామినేటెడ్ పదవిలో కొనసాగుతున్నాడు. అయితే ఆయనను కాదని బీజేపీ పార్టీకి చెందిన నర్మధ మల్లిఖార్జున్ లు ఆ పదవి కోసం తెగ ప్రయత్నాలు చేపట్టారు.మరోవైపు ఇప్పటికే కేంద్రంలో ఉన్న నేతలను కలిసి తమకు ఆ పదవి ఇవ్వాలని వినతీ పత్రాలు అందజేశారు..సుదీర్ఘకాలం కలమం పార్టీకి పనిచేసిన తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.భార్యభర్తలుగా కంటోన్మెంట్ బోర్డుకు వైస్ ప్రెసిడెంట్ గా పనిచేసిన అనుభవం ఉందని వారు గుర్తు చేశారు.తమలో ఒకరికి నామినేటెడ్ పదవకి ఇవ్వాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీ లక్ష్మణ్  దృష్టికి తీసుకువెల్లారు.ఈ పర్యాయం తమకు ఇస్తే పార్టీకి, తాము చేసిన సేవలకు న్యాయం చేసినవారవుతారని తెలియజేశారు.మరోవైపు రెండు పర్యాయాలు ఒక నేతకు మాత్రమే అవకాసం కల్పించారని తాజాగా తమకు ఒక అవకాశం ఇస్తే  పూర్తి స్థాయిలో పార్టీకి, బోర్డుకు న్యాయం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇక రాష్ట్ర కార్యవర్గంలో వారికి స్థానం లభించడంతో సంతోషం వ్యక్తం చేశారు. తమ సేవలను గుర్తించి పార్టీలో రాష్ట్ర స్థాయిలో స్థానం కల్పించినందుకు రాష్ట్ర,కేంద్ర నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. నామినేటెడ్ పదవి కోసం కేంద్ర నేతలు అవకాశం కల్పించినా, కంటోన్మెంట్ స్థానిక నేతకలు అందుకు సహకరిస్తారా? లేదా అన్నది మాత్రం భవిష్యత్తులో తేలనుంది..

# పేరుకే నామినేటెడ్ సభ్యుడు, వైస్ ప్రెసిడెంట్ చేతలు
### -కేంద్ర,రాష్ట్ర నేతలు ఫోటోలతో కూడిన బ్యానర్.


**కంటోన్మెంట్ డిసెంబర్ 31 (ప్రజాకలం ప్రతినిధి):**
కంటోన్మెంట్ నియోజికవర్గంలో ఆయన పేరు చెప్పితే తెలియని వారు లేరు. బోర్డులో ఆయన చెప్పిందే చేయాల్సిందే. ఆ నేత తాజాగా నిత్యం వార్తల్లో నిస్తున్నాడు. ఏదో ఒక సమస్యను తెరమీదికి తీసుకువచ్చిన పేపర్లో కనిపిస్తాడు. బోర్డుకు ఆయన నామినేటెడ్ సభ్యుడు. రెండు పర్యాయాలుగా ఆయన ఈ పదవిలో కొనసాగుతున్నారు. వార్డు స్థాయి మొదలు నియోజికవర్గం,ఇటు రాష్ట్ర స్థాయి నేతలను సైతం నిలదీయడంతో దిట్ట. సమస్య పరిష్కారం కాలేదంటే నేరుగా కోర్టుకు వెల్లి పోరాటం చేయడం ఆయన నైజం. కానీ 2025 కొత్త సంవత్సరం సందర్బంగా నియోజికవర్గంలో పెద్ద ఎత్తున బ్యానర్లు ఏర్పాటు చేశారు. ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆ బ్యానర్ లో తన ఫోటో ఓ పక్కన ఉంచే మరో పక్కన కేంద్ర మంత్రులు, రాష్ట్ర నేతలతో కూడి పోటోలను కూడా ఏర్పాటు చేశారు. ఇలా నియోజికవర్గంలో ఏ కూడలిలో చూసినా ఈ నేత ఏర్పాటు చేసిన బ్యానర్లే దర్శనమిస్తున్నాయి. ఇది ఇలా ఉంటే ఆయన గతంలో బోర్డుకు ఉపాద్యక్షుడుగా పనిచేశారు. తాజాగా నామినేటెడ్ పోస్టులో ఉన్నారు. నామినేటెడ్ పోస్టును మరిచిన సదరు నేతల తాను బోర్డుకు వైస్ ప్రెసిడెంట్ గా కొనసాగుతున్నాట్లు బ్యానర్లో ఏర్పాటు చేసుకున్నాడు. ఇది చూసిన స్థానిక నేతలు జనం ముక్కున వేలేసుకుంటున్నారు. జాతీయ స్థాయిలో తన పలుకుబడిని చూపించే ఆయన




నామినేటెడ్ సభ్యుడు అని చెప్పుకునేందుకు సిగ్గుపడ్డాడో ఏమో కానీ వైస్ ప్రెసిడెండ్ అని మాత్రమే రాశారు.

పాపం ఆయన ఇంకా అదే పోస్టులో ఉన్నా అని కళలుకంటున్నాడని మిగతా పార్టీల నేతలు వెక్కిరిస్తున్నారు. తాను చేసిన ఈ పనితో కేంద్రం మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు ఈటల రాజేందర్, రాజ్య సభ సభ్యుడు లక్ష్మణ్ కు కూడా ఇక్కట్లు తప్పడం లేదు.ఇప్పటికైనా బ్యానర్ల ఏర్పాటు చేసే మందుకు కాస్త జాగ్రతవహిస్తే తనతో పాటు జాతీయ స్థాయి నేతలకు కూడా సమస్యలు తలెత్తవు..

# ప్రచారంలో జోరు
### -బోర్డు ఆదాయంకు నీరు




**కంటోన్మెంట్ డిసెంబర్ 31 (ప్రజాకలం ప్రతినిధి):**
కంటోన్మెంట్ నియోజికవర్గంలో అధికారుల నిర్లక్ష్యాన్ని కొందరు సొమ్ముచేసు కుంటున్నారు.బోర్డు పరిధిలో ఇష్టానుసారంగా ప్రకటనలు చేసుకుంటా నియామాలను తుంగలోతొక్కుతున్నారు.స్థానికంగా ఓ ప్రయివేట్ స్కూల్ ప్రకటన చూస్తుంటేనే అర్థం చేసుకోవచ్చు.ఈ ప్రకటనలకు అనుమతి ఎవరు ఇఛ్చారో తెలియదు కానీ, ఇలా బస్ట్ స్టాప్ లో ఆ స్కూల్ ప్రకటన ముద్దుగా ఏర్పాటు చేశారు. కానీ అసలు కథ ఏంటో ఓసారి చూడండి. కంటోన్మెంట్ నియోజికవర్గంలో ప్రకటనలు చేసేందుక ఓ సంస్థకు  పూర్తి బాధ్యతు అప్పగించారు. ఏ ప్రకటైనా సరే వారు మాత్రమే చేయాల్సి ఉంది. కానీ వారికి ఎటువంటి సమాచారం ఇచ్చారో తెలియదు, ఇక్కడ మాత్రం తమ ప్రకటన ఏర్పాటు చేసి ఇలా  ప్రచారం చేస్తున్నారు.ఇలా ఇష్టం వచ్చినట్లు అడ్డగోలుగా ప్రచారం చేస్తున్నారు.ఇంతలా నియమాలను ఉల్లంగించి ప్రచారం చేస్తున్నారు కూడా బోర్డు అధికారులు మాత్రం తమకేం తెలియనట్లు వ్యవహిస్తున్నారు. చడీచప్పుడు లేకుండా నిద్రమత్తులో తూగుతున్నారు.ఇలా బోర్డు అధాయాంకు గండికొట్టేలా ప్రకటనలు ,ప్రచారం చేస్తున్నా సదరు  స్కూల్ పై చర్యలు ఎందుకు తీసుకుంటలేదో అధికారులు, లేదా ఆ ప్రకటనల యజమాని సమాధానం చెప్పాల్సి ఉంది.

# భక్తి ముసుగులో బడి పంతులు పై మూకదాడి

- విద్యార్థి కాళ్ళు టీచర్ తోమొక్కించడం హిందూ ధర్మామా?
- దళిత ప్రధానోపాధ్యాయుడిపై దౌర్జన్యం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి
- తుక్కుగూడ హెచ్ఎంను  పరామర్శించిన కేవీపీఎస్
- కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు



**మహేశ్వరం, డిసెంబర్ 31,(ప్రజా కలం)**
రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల దళిత గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కే రాములు అయ్యప్ప మాల వేసుకున్న ఎనిమిదో తరగతి విద్యార్థినికి మోకాలు తాకిందనే నెపంతో విధి నిర్వహణలో ఉన్న దళిత ప్రధానోపాధ్యాయుడు పై 50 మంది మతోన్మాద దుండగులు మూక దాడి చేయడం కిరాతక చర్య అని తక్షణమే వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు. మంగళవారం తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థి కాళ్ళు టీచర్ తో మొక్కించిన అమానుష సంఘటన పై కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లాప్రతినిది బృందంతో కలిసి బాధిత ప్రధానోపాధ్యాయుడు కె రాములు ను కలిసి పరామర్శించారు విద్యార్థులు, పాఠశాల స్టాఫ్ ను అడిగి వివరాలు తెలుసుకున్నారు ప్రధానోపాధ్యాయుడు కే రాములను పరామర్శించిన అనంతరం కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు మీడియాతో మాట్లాడారు ఈ అమానుష చర్యను కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు  తక్షణమే పాఠశాలపై ప్రధానోపాధ్యాయుడిపై దౌర్జన్యానికి పాల్పడిన దుండగులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆయున పోలీసున్న తాధికారుల నులు డిమాండ్ చేశారు  డిసెంబర్ 21న పాఠశాల ఆవరణలో విద్యార్థులందరినీ కూర్చోబెట్టి పాఠ్యాంశం బోధిస్తున్న సందర్భంలో విద్యార్థిని నిలబెడుతున్నప్పుడు  8వ తరగతి చదువుతున్న అరుణ్ అనే విద్యార్థి అయ్యప్ప మాల వేసుకుని కూర్చున్నాడు అతనికి  మోకాలు తాకడంతో అయ్యప్ప స్వామి మాల వేసుకున్న వారికి విద్యార్థి సమాచారం అందించడంతో డిసెంబర్ 23న పాఠశాల పైకి ఒకేసారి అయ్యప్ప మాలలు వేసుకుని మరి కొంత మంది సివిల్ డ్రెస్ లో ఉన్నటువంటి మొత్తం 50 మంది జైశ్రీరామ్ జై అయ్యప్ప అనుకుంటూ ప్రదానోపాధ్యాయుడుపై దౌర్జన్యానికి పాల్పడ్డారని చెప్పారు పాఠశాల ఉపాధ్యాయులు ఎంత మేరకు నచ్చ చెప్పిన వినకుండా సభ్య సమాజం తలదించుకునేలా ప్రధాన ఉపాధ్యాయుడుచే విద్యార్థి కాళ్లు మొక్కించారని ఆవేదన వ్యక్తం చేశారు  ఇది మతోన్మాదులు మనువాదులు చేసిన దుశ్చర్య అన్నారు.ఆచార్యదేవోభవ అని



కొలిచే వారికి ఉన్మాదం తలకెక్కిందన్నారు దేవుడు భక్తుడి కాళ్లు మొక్కడం ఎక్కడైనా చూసామా? అనివారు  ప్రశ్నించారు? కాళ్లు మొక్కించే టైంలో కులం పేరుతో దూషించడమే కాకుండా దౌర్జన్యానికి పాల్పడ్డారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా దానిని వెనక్కి తీసుకోవాలని హెచ్ ఎంను మానసిక ఒత్తిడి చేసి భయభ్రాంతులకు గురి చేశారని చెప్పారు .విధి నిర్వహణలో ఉన్న దళిత ప్రధానోపాధ్యాయుడిపై ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై వీడియో ఫుటేజ్ ఆధారంగా తక్షణమే వారి పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు  తక్షణమే జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ జోక్యం చేసుకొని వారిపై చర్యలు తీసుకోవాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం డిమాండ్ చేసింది లేనట్లయితే రాష్ట్రవ్యాప్త ఆందోళన చూస్తామని వారు హెచ్చరించారు.ఆధునిక సమాజంలో ఇలాంటి ఆటవిక చర్యలను ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు పౌర సమాజం ఖండించాలన్నారు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు పాఠశాల విధుల నిర్వహణను అడ్డుకోవడం వంటి సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు భక్తి ముసుగులో బడిపంతులు పై దాడి చేస్తారా అని ప్రశ్నించారు టీచర్ చేత విద్యార్థులది కాళ్లు మొక్కించడం హిందూ ధర్మంలో ఎక్కడ ఉంది అని వారు ప్రశ్నించారు. దౌర్జన్యం చేయడానికి కూడా జైశ్రీరామ్ అనే పదం వాడుతారా అని ప్రశ్నించారు. ఈ ఘటనకు పాల్పడిన ఏ ఒక్కరిని వదిలిపెట్టకుండా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రతినిధి బృందంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు బోడ సామేల్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్ కేవీపీఎస్ జిల్లా నాయకులు బండి సత్తన్న, చెరుకూరి నరసింహ ,జె దాసు తదితరులు పాల్గొన్నారు.









Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com